మనసులో మాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు
ఆదివారం 17 మే 2026 పేజీలు : 16

కాకినాడ రూరల్ కొవ్వూరులో ఘోర ప్రమాదం

నలుగురు మృతి

కాకినాడ (మనసులో మాట) మే 16.. కాకినాడ రూరల్ కొవ్వూరు బైపాస్ రోడ్లో ఘోర రోడ్డు ప్రమాదం శనివారం ఉదయం జరిగింది. ఈ దురఘటన లో అక్కడక్కడే నలుగురు ఉపాధి మహిళా కూలీలు మృతి చెందగా మరో ఇద్దరు మహిళ కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ సంఘటన శనివారం తెల్లవారు జామున ఆ రహదారి పై అత్యంత వేగంతో టిప్పర్ ఉపాధి శ్రామికులను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అలాగే ఆ సమయంలో టిప్పర్ డ్రైవర్ మందు త్రాగి ఉన్నట్లు తెలిపారు. కూలీలకు హాజరుకు ఉపయోగించే ఫేస్ యాప్కు నెట్ అందకపోవడంతో పనులు చేసుకుంటున్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్ నమోదు కోసం రోడ్డు పక్కకు పిలిచినట్లు గా వారు చెప్పారు. 20 మంది పూర్తయిన తర్వాత వారు వెళ్లిపోగా మిగిలిన ఆరుగురికి యాప్ స్కాన్ చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు అక్కడి స్థానికులు చెప్పారు. - మిగతా వార్త 2లో

అంగన్వాడీల నుండి నూరు శాతం ఎలిమెంటరీలలో జాయినింగ్ ఉండాలి

- అంగన్వాడి సెంటర్లో మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి, నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు
- నిర్ణీత వయస్సు దాటిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ సెంటర్లో జాయిన్ చేయించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి
- ఏలూరు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

మిగతా 2



వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా కుడిపూడి రాంబాబు

మండపేట (మనసులో మాట) మే 16.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా మండపేట నియోజకవర్గానికి చెందిన కుడిపూడి రాంబాబు నియమితులయ్యారు. రాంబాబు సతీమణి కే భవాని మండపేట జెడ్పీటీసీ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రీజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, జిల్లా ఇంచార్జ్‌లు చిర్ల జగ్గిరెడ్డి, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, రాష్ట్ర వైసిపి కార్యదర్శి కర్రి పాపారాయుడు, - మిగతా వార్త 2లో

ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత

'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

- స్టీల్ గ్లాసు, మట్టి వాటర్ బాటిల్స్ కు ప్రాధాన్యతనివ్వాలి: కమిషనర్ రాహుల్ మీనా
- ప్లాస్టిక్ భూతాన్ని తరిమేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: ప్రజారోగ్యంపై ప్రభావం చూపే ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం వీఎల్ పురంలో జిల్లా స్థాయి 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాహుల్ మీనా, స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తో కలసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సాధనపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రసంగిస్తూ.. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమంగా భావించకుండా, మన ఆరోగ్యానికి ఉద్దేశించబడిన కార్యక్రమంగా భావించాలన్నారు. గతంలో క్లాత్ సంచులు, జ్యూట్ బ్యాగులు వినియోగించే వారని.. కాలక్రమేణ ప్లాస్టిక్ వినియోగం - మిగతా వార్త 2లో

ఆ ప్రమాదం నన్ను కలచి వేసింది

- కాకినాడ రూరల్ రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్
- ఉపాధి కూలీల మరణ వార్త విని తీవ్ర కలత..
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

మిగతా 2

పరిశుభ్రత పాటించి, డెంగ్యూనీ నివారించాలి

రాజోలు మే 16, మనసులోమాట: పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా దోమల నివారణ చర్యలు చేపట్టి డెంగ్యూ వ్యాధిని నివారించాలని సఖినేటిపల్లి వైద్యఆరోగ్య సిబ్బంది సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతతోనే డెంగీ మహమ్మారికి అడ్డుకట్ట వేయొచ్చన్నారు. "డెంగీని అంతం చేద్దాం – సమాజ ఆరోగ్యానికి బాటలు వేద్దాం" నినాదంతో వైద్య ఆరోగ్య సిబ్బంది కరపత్రాలు పంచుతూ అవగాహన ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. లలిత, పి.హెచ్.ఎన్., పి. ఎల్. ఎన్. స్వామి, స్టాఫ్ నర్స్ ఎ.సావిత్రి, ఫార్మసిస్ట్ కె. ఉష, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఏ.ఎన్.ఎం.లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా

కుడిపూడి రాంబాబు

– మొదటి పేజీ తరువాయి సహకరించిన పార్టీ శ్రేణులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బీసీల సంక్షేమం కోసం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాంబాబు పేర్కొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా నియమితులైన పలువురు వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, రీజినల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ, జిల్లా ఇంచార్జ్‌లు చిర్ల జగ్గిరెడ్డి, చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, కర్రి పాపారాయుడు సహకారాన్ని కొనియాడారు.బీసీ వర్గాల అభ్యున్నతికి, పార్టీ ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో పనిచేస్తానని కుడిపూడి రాంబాబు ఈ సందర్భంగా తెలిపారు.

ఆ ప్రమాదం నన్ను కలచి వేసింది

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: కాకినాడ రూరల్ కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం పనులకు వెళ్తూ ఉపాధి శ్రామికులు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత హృదయవిధారకమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే మంత్రి స్పందించి కాకినాడ జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడి వివరాలు సేకరించారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద స్థలంలో బాధితులకు తక్షణ సహాయక చర్యలు అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్) కి తరలించి, వారికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ఈ ఘోర ప్రమాదం నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ భద్రతా ప్రమాణాలపై అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు."పొట్టకూటి కోసం వెళ్ళిన శ్రామికులు ఇలా అనంత లోకాలకు వెళ్ళడం నన్ను తీవ్రంగా కలచి వేసింది. ఈ కష్ట కాలంలో మృతి చెందిన శ్రామికుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది. ఇకపై పని ప్రదేశాల్లో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలి. జాతీయ రహదారులు, బైపాస్ రోడ్ల వెంబడి ఉపాధి పనులు జరిగే చోట వాహనాల వేగాన్ని నియంత్రించేలా ప్రత్యేక వేగ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కూలీల భద్రత దృష్ట్యా హెచ్చరిక బోర్డులను తప్పని సరిగా ఉంచాలి"..అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలు త్వరితగతిన అందేలా చూడాలని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత

– మొదటి పేజీ తరువాయి పెరిగి ఆరోగ్యానికి చేటు తెచ్చుకుంటున్నామన్నారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, గాలి కాలుష్యం పెరిగి పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. ప్లాస్టిక్‌లోని ప్రమాదకర రసాయనాలు ఆహారంలోకి చేరడం లేదా మైక్రో ప్లాస్టిక్స్ శరీరంలోకి ప్రవేశించటం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదముందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. అలాగే పరిశుభ్రత మన ఇంటి వరకే పరిమితం కాకూడదని, అందరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిసరాల పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ.. 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం ఒక ప్రత్యేక థీమ్ ఆధారిత కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, ఈ నెల 'ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్' థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహించుకోవటం జరిగిందన్నారు. రాజమహేంద్రవరంలో చూసుకుంటే రోజూ టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు నదిలో కలుస్తుండటంతో.. గోదావరి నది తీవ్రమైన పర్యావరణ ముప్పును ఎదుర్కొంటోందన్నారు. నది తీర ప్రాంతాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, పాలిథిన్ కవర్లు నీటిని కలుషితం చేయడమే కాకుండా, నదీ జల వ్యవస్థను దెబ్బతీస్తున్నాయన్నారు. కనుక ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. అలాగే నగర పౌరులలో ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాలపై చైతన్యం తీసుకువచ్చేందుకు నగర పాలక సంస్థ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలలోనూ ఇప్పటికే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని.. ప్రజలు కూడా తమ ఇళ్లల్లో స్టీల్ గ్లాసు, మట్టి వాటర్ బాటిల్స్ లకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ పర్యావరణానికి పెనుముప్పుగా తయారైన ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని పిలుపునిచ్చారు. ఇటీవల నగరంలోని ఒక కల్వర్టు వద్ద పూడిక తీయడంతో.. 3-4 గంటల వ్యవధిలోనే 10 లారీల వ్యర్థాలు వచ్చాయని, అందులో అధిక భాగం ప్లాస్టిక్ వ్యర్థాలే ఉన్నట్లు చెప్పారు. కనుక భవిష్యత్తు తరాల్ని దృష్టిలో ఉంచుకుని, అందరూ కలిసికట్టుగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యంగా చిన్నారులకు బాల్యం నుంచే ప్లాస్టిక్‌ను దూరం చేయడం ద్వారా వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించవచ్చన్నారు. అనంతరం 'స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర' పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్లాస్టిక్ రహిత సంచులను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ వీ వినూత్న, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీల నుండి నూరు శాతం ఎలిమెంటరీలలో జాయినింగ్ ఉండాలి

నూజివీడు (మనసులో మాట) మే 16: నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ముసునూరు మండలం వలసపల్లి గ్రామంలో శనివారం అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూలును జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్నారులతో మమేకమై కొన్ని ప్రశ్నలను వేసి సమాధానాన్ని రాబట్టారు. ఇదే గ్రామంలో రెండు అంగన్వాడీ సెంటర్లో పదిమందిని ప్రాథమిక పాఠశాలలో జాయిన్ చెయ్యటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సిడిపివో జిల్లా కలెక్టరుకు వివరించారు. ఈ రోజు మెనూ ప్రకారం ఫ్రైడ్ రైసును చిన్నారులతో కలసి రుచిచూసి, నాణ్యత లేదని జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. పునరావతం అయితే శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అంగన్వాడీ ప్రీస్కూలులో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో నూరుశాతం చేరికలు ఉండాలని అన్నారు. నిర్ణీత వయస్సు దాటిన ప్రతి చిన్నారిని అంగన్వాడి స్కూల్లో చేర్పించి, విద్యాబుద్ధులు నేర్పించాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లో మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని, నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ప్రయోజనాలుపై అవగాహన కల్పించి, వారిని ప్రభుత్వ పాఠశాలలు వైపు ఆకర్షించేలా చూడాలని అన్నారు. మెరుగైన మౌళిక సదుపాయాలు, సుశిక్షితులు అయిన టీచర్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు పంపిణీని విద్యార్థులు తల్లిదండ్రులకి వివరించాలని అన్నారు. ఉచిత యూనిఫారాలు, డిజిటల్ క్లాసు రూమ్లు, నాణ్యమైన బోధన మరియు ఇంగ్లీష్ మీడియం, మధ్యాహ్న భోజనపథకం తదితర పథకాలను అవగాహన కల్పించి లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, జిల్లా పంచాయతీశాఖ అధికారి కె.అనురాధ, డివిజనల్ పంచాయతీ అధికారి యం.పి.యన్. సుందరి, తహశీల్దారు డి.ప్రశాంతి, ఇంచార్జి యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, సిడిపివో పి.విజయకుమారి, అంగన్వాడీ టీచర్లు యం.కృష్ణ కుమారి, పి.కుమారి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ కొవ్వూరులో ఘోర ప్రమాదం

– మొదటి పేజీ తరువాయి ఈ ప్రమాదంలో చీడిగ ప్రాంతానికి చెందిన వాసంశెట్టి సత్యవతి, పాలిక కృష్ణవేణి, కాదా చిట్టెమ్మ, చెల్లూరి అన్నవరంలు మృతిచెందగా పాలిక నాగమణి, మట్టపర్తి అరుణ కుమారిలకు గాయాలయ్యాయి. ఉదయమే ఈ ప్రమాదం జరగడంతో ఈ వార్త దాహం లా చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించింది. గత మూడు నెలల కాలంలో కేవలం హైవే ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోయిన అనేక కుటుంబాలు వీధిన పడ్డాయి. కాకినాడ చుట్టుపక్కల గ్రామాల కూడలి హైవేగా మారడం గ్రామాలకు ఆనుకుని ఉన్నాయి. ఈ హైవే అరకొరగా పూర్తయిన రవాణా సౌకర్యానికి వీలు లేకపోయినా భారీ వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు నిర్వహించడం వల్ల అవగాహన లోపం వల్ల అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక పేద కూలి పని చేసుకునే కుటుంబాలు రోడ్డును పడుతున్నాయి. ఈ రహదారి పై అనేక ప్రమాదాల జరిగి చాలా మంది మృత్యువాత పడ్డారు.రోడ్డు భద్రత భవనాల శాఖ అధికారులు ఈ హైవేలపై పర్యవేక్షణ లోపం కారణం గానే జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోక పోవడం పై హైవేపై జీబ్రా క్రాసింగ్లు వంటివి ఏర్పాటు చేయక పోవడం వల్ల హైవే రహదారిపై భారీ ప్రమాదాలు జరుగుతున్నయని పరిశీలకులు ఆక్షేపిస్తున్నారు. జిల్లా పోలీసులు గ్రామాల అనుకుని ఉన్న హైవేలపై ఏర్పాటు చేసిన పెట్రోలింగ్ వాహనాలు సక్రమంగా పనిచేయక పోవడం వల్ల ఎప్పటి కప్పుడు సి సి కెమెరాలు (నేత్రాలు) పర్యవేక్షణ లోపం వల్ల రాత్రులు తెల్లవారులు రాత్రి సమయాలలో భారీ వాహనాలు అత్యంత వేగంతో ఈ రహదారులపై రాకపోకలు నిర్వహించడం తెల్లవారు జామున అదే వేగంతో రావడం వల్ల ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నావని స్థానికులు తెలుపు తున్నారు. హైవేలపై పోలీస్ హైవే పెట్రోలింగ్ వాహనాలు అందుబాటులో ఉండేలా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సహకరించాలని అనేకమంది విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే భారీ వాహనాలు, లారీలు, టిప్పర్లు వంటి ఇసుక మట్టి గ్రావెల్ వంటివి రాత్రులు రవాణా చేస్తున్న వాహనాలపై రవాణా శాఖ అధికారులు పట్టించు కోకపోవడం రాత్రి సమయాలల్లో వాహనాలను తనిఖీలు చేయకపోవడం వల్ల కనీసం లైసెన్సు ఇన్సూరెన్స్ లేని వాహనాలు హైవేలపై అత్యంత వేగంతో తిరుగుతూ ప్రమాదాలు చేస్తున్నారని హైవే ని ఆనుకుని ఉన్న గ్రామస్తులు ఆరోపించారు. ఇప్పటికైనా రవాణా శాఖ అధికారులు మేల్కొని రాత్రి సమయాలలో తిరిగే వాహనాలను తనిఖీలు చేసి సురక్షితంతో కూడిన వేగంతో రవాణా సౌకర్యాలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రవాణాశాఖ అధికారులను కోరుతున్నారు. ప్రతి సంవత్సరం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రమాదాల శాతం తగ్గిందని పేపర్ పై చెప్పడమే తప్ప ప్రతినెల హైవేలపై అనేక ప్రమాదాల బారిన పడి అనేక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని దీనిపై పోలీసు వారు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రమాదాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని హైవేలకు ఆనుకుని అనుసంధానంగా ఉన్న గ్రామస్తులు జిల్లా ఎస్పీని కోరుతున్నారు. మృతులంతా పేదలు, వ్యవసాయ కార్మికులు కావడంతో వారి కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ రహదారిపై వెళ్లే వాహన సాధకులు అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో మత్తుమందు సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ఇలాంటి దుర్ఘటనలు చోటు చేసుకుంటు న్నాయని ప్రజలు వాపోతున్నారు. తక్షణం జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ జిల్లా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని హైవే ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

హనుమాన్ జయంతి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల

నిడదవోలు (మనసులో మాట) మే16.. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండలం రావిమెట్ల గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 19వ. వార్షికోత్సవ వేడుకలలో స్వామి వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అందరూ పొందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నియోజకవర్గ,పట్టణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిడదవోలు లో చలివేంద్రం ప్రారంభం

నిడదవోలు (మనసులోమాట) మే16.. నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు పట్టణంలో గల సంతమార్కెట్ అంబేద్కర్ చౌక్ వద్ద ప్రభు నివాస్ ప్రేయర్ ఫెలోషిప్. ఫైర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలసంక్షేమ సంఘం అధ్యక్షులు జువ్వలరాంబాబు దాహార్తులకు చల్లని మజ్జిగ పంపిణీ చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగి పోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో స్వచ్ఛంద సంస్థలు ప్రజల దహార్తిని చేర్చడానికి ముందుగా రావాలని నిర్వాహకులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఎ.స్టాలిన్ బాబు, ప్రమోద్ కుమార్, బి మనోహర్, బి. నెహెమియా, కె. ప్రసాద్ ఎ. మార్తమ్మ సుందర్ సింగ్,మోషే పాల్, గండి శ్రీనివాస్ రావు, కె.ప్రసాద్ తదితరులు సేవలు అందించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

హెచ్ డి ఎస్ మెంబర్లు కంభం. రమేష్, భారతి

చింతలపూడి(మనసులో మాట) మే 16: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు కృషి చేయాలని చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కంభం. రమేష్,భారతి లు అన్నారు .శనివారం రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారూ.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ పరిసరాల పరిశుభ్రత పాటించాలని,పర్యావరణ పరిరక్షణ కు పాటు పాటుపడాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,స్థానిక ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ నాయకత్వంలో చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపడుతున్నట్లు రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.విజయలక్ష్మి,ఆర్ ఎం వో డా.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల బాధలు పాలకులకు, అధికారులకు పట్టవా?

- దేశంలోకెల్లా ఏపీలోనే అత్యధికంగా పెట్రోల్, డీజిల్ ధరలు
- ఆక్వా ఫుడ్ ధరలు పెంచి ఎవరికి లబ్ధి చేకూర్చాలనుకుంటున్నారు?
- పుష్కరాలు తరుముకొస్తున్న కానరాని పనులు... లోపభూయిష్టంగా ఘాట్ పనులు
- కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడిన మాజీ ఎంపీ భరత్
- పుష్కరాల రేవు వద్ద మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి కుండీలు ఏర్పాటు

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: మనుషులే తట్టుకోలేని ఉష్ణోగ్రతల నేపథ్యంలో మూగజీవాల బాధలు ప్రస్తుత పాలకులకు, అధికారులకు పట్టకపోవడం విచారకరమని మాజీ ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ మండిపడ్డారు. స్థానిక పుష్కరాల రేవు వద్ద మూగజీవాలు, పక్షుల దాహార్తిని తీర్చేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నీటి కుండీలను ఏర్పాటు చేశారు. ఆవులు, దూడల కోసం స్వయంగా ఆయనే తవుడు కలిపి వాటికి పెట్టారు. దూడలకు అరటి పళ్ళు తినిపించారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ ఎండ వేడిమికి మనుషులే విలవిలలాడిపోతున్నారని ఇక మూగజీవాలు ఎలా తట్టుకుంటాయని ఆయన ప్రశ్నించారు. దాతృత్వానికి మారుపేరైన రాజమహేంద్రవరంలో పరిస్థితి ఇలా ఎప్పుడూ లేదని, దానికి పాలకులే కారణమని అన్నారు. త్వరలో గోదావరి పుష్కరాలు రాబోతున్నాయని ఈ చిన్న పనులే చేయలేని కూటమి ప్రభుత్వం పుష్కరాలను ఏ విధంగా నిర్వహిస్తుందని ప్రశ్నించారు. కనీసం రాజమండ్రి కార్పొరేషన్ అధికారులు నీటి కుండీలను ఎందుకు ఏర్పాటు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కుండీలను ఏర్పాటు చేశామని భరత్ తెలిపారు.

వీధి కుక్కుల పేరుతో భారీ స్కాం..

వీధి కుక్కలకు సంబంధించి ఏబీసీ ఆపరేషన్ల విషయంలో పెద్ద ఎత్తున స్కాం జరుగుతోందని, రోజూ యాభై కుక్కలకు ఆపరేషన్లు చేశామని బిల్లులు వసూలు చేయడం తప్ప జరుగుతుందో లేదో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కుక్కలకు ఐసోలేషన్ చేస్తున్నారో లేదో కూడా తెలియదని, దీనిపై పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని అయన అన్నారు. మానవతా దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో నగరంలోని ముఖ్య ప్రాంతాల్లో నీటి కుండీలను ఏర్పాటు చేసి మూగజీవాలు పక్షుల దాహార్తిని తీరుస్తామన్నారు.

నాడు అభివృద్ధి.. నేడు దుర్వాసన

ఇదే పుష్కర ఘాట్ ప్రాంతంలో తన హయాంలో ఏర్పాటు చేసిన ఐ లవ్ రాజమహేంద్రవరం లోగో వద్ద పరిస్థితి అధ్వానంగా ఉందని, నీరు నిల్వ ఉండి దుర్వాసన కొడుతోందన్నారు. సెంట్రల్ జైలు రోడ్డు, పుష్కర ప్లాజా, కంబాలచెరువు పార్క్.. ఇవన్నీ నిర్వీర్యం చేస్తున్నారని, వై జంక్షన్ వద్ద ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఎక్కడ చూసినా వాటర్ ఫౌంటెన్లు మురుగు నీటితో ఉండటం ఈ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.

ఏపీలోనే ఇంధన ధరలకు రెక్కలు

దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పై అధిక ధరలు వసూలు చేస్తున్నారని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడులో కూడా ఏపీ కంటే తక్కువ ధరలే ఉన్నాయని ఏపీలో ఎందుకు ఎక్కువ వసూళ్లు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వైసీపీ హయాంలో పెట్రోల్ ధర పెరిగినప్పుడు పెట్రోల్ బంకులు వద్దకు వెళ్లి నిరసన చేసిన చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఇప్పుడు దీనికి ఏమి సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో భాగమైన కూటమి ప్రభుత్వం తక్షణమే పెట్రోల్ ధరలను తగ్గించాలని భరత్ రామ్ డిమాండు చేశారు.

ఆక్వా రైతులకు పిడుగులాంటి వార్త

మరో వైపు ఆక్వా రైతులకు పిడుగు లాంటి వార్త వచ్చిందన్నారు. ఆక్వా ఫుడ్ పై టన్నుకి కి పదివేల రూపాయలు పెంచడం దారుణం అన్నారు. ఆక్వా ఫుడ్ తయారుచేసే కంపెనీలు ఆంధ్రప్రదేశ్లో ఆరు ఉంటాయని అవన్నీ తెలుగుదేశం పార్టీకి అనుకూలమైన సామాజిక వర్గీయులవేనని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం వారికి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించడం సరికాదన్నారు. దేశంలో కెల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 40 శాతం సీ ఫుడ్ ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని, దాని వల్ల ఆర్థికంగా ఆంధ్రప్రదేశ్ లాభపడుతోందన్నారు. అయితే ఆక్వా ఫుడ్ పై టన్నుకి 10 వేలు పెంచడం ద్వారా ఇక సాగు చేసే అవకాశాలు తగ్గి ఎగుమతులు కూడా తగ్గి పోతాయని, ఇది రాష్ట్ర అభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతుందని భరత్ అన్నారు. ఆక్వా ఫుడ్ ధరలు పెంచడం వల్ల మన రాష్ట్రం నుంచి ఎగుమతులు తగ్గుతాయని.. పొరుగు రాష్ట్రాల నుంచి గాని ఇతర దేశాల నుంచి గాని ఎగుమతులు జరిగి మన ఏపీకి తీవ్రమైన నష్టం కలుగుతుందని అన్నారు. తక్షణమే ఆక్వా ఫుడ్ ధరలు తగ్గించాలని, లేకుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని భరత్ హెచ్చరించారు.

పుష్కర పనుల్లో కొరవడిన నాణ్యత..

అనంతరం పుష్కరాల రేవులో జరుగుతున్న పనులను భరత్ పరిశీలించారు. భక్తులు జారిపోయేలా టైల్స్ ఉన్నాయని పనులన్నీ లోకబోయిష్టంగా జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. పుష్కరాలు సమీపిస్తున్న కొద్ది పనులు ప్రారంభమే కాలేదని, కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చూస్తే పుష్కరాలు ఏ విధంగా జరుగుతాయో అన్న ఆందోళన నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎట్టకేలకు కల్వర్టుల నిర్మాణం పనులు...

నెల రోజుల పాటు ట్రాఫిక్ బంద్ - అటు ఆర్తమూరు పెడపర్తి - తీరనున్న ప్రజల కష్టాలు..

మండపేట (మనసులో మాట)మే 16. మండపేట నుండి ద్వారపూడి వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్డు లో ప్రజల అవస్థలు తప్పనున్నాయి. ఎట్టకేలకు కల్వర్టు లు నిర్మాణం చేపట్టారు. ఈ రహదారి లో ఐదు చోట్ల నూతనంగా కల్వర్టు లు నిర్మించి వాటికి అప్రోచ్ రోడ్ వేస్తారు. దీంతో ఆయా కల్వర్టు లు వద్ద పడ్డ ఇబ్బందులు అన్ని తొలగిపోనున్నాయి. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చొరవ తీసుకుని ఈ ఏడాది వేసవి లో ఈ పనులు పూర్తి చేయాలని అధికారులకు హుకుం జారీ చేశారు. ఈ నేపథ్యం లో ఈ పనులు ఆరంభించారు. ఈ నెల నుండి జూన్ 20 వరకు ఈ రహదారి లో రాకపోకలు నిషేధించారు. నెల రోజుల పాటు ట్రాఫిక్ బంద్ చేస్తారు. నిర్మాణం పనులు వలన మోటర్ సైకిల్ పై వెళ్ళే వారు కూడా మరో మార్గం లో ప్రయాణం చేయాలని అధికారులు చెబుతున్నారు. మండపేట రామచంద్రాపురం నుండి వెళ్ళే వారు అటు ఆర్తమూరు పెడపర్తి మీదుగా అనపర్తి చేరుకుని అక్కడి నుండి రాజమహేంద్రవరం వెళ్ళొచ్చు. ఇటు ఏడిద, మోదుకూరు మీదుగా రాజమహేంద్రవరం కు రాకపోకలు సాగించవచ్చు. ఏడిద మీదుగా ఆర్టీసీ సర్వీసులు నడుపుతున్నారు. ద్వారపూడి నిర్మించిన రెండేళ్ల తర్వాత ఈ కల్వర్టు లు నిర్మాణం చేపట్టారు. మండపేట నుండి ఆర్తమురు మూడు తూములు వద్ద, తాపేశ్వరం సొసైటీ పెట్రోల్ బంక్ వద్ద,తాపేశ్వరం ఇప్పనపాడు బొమ్మల గుడి వద్ద, ఇప్పన పాడు రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో, చిన ద్వారపూడి అమ్మవారి ఆలయం వద్ద, కల్వర్టు లు నిర్మాణం చేపట్టారు. ఇక్కడ ఈ నిర్మాణాలు పూర్తి అయితే అప్రోచ్ రోడ్ వేస్తారు. అనంతరం ఈ రహదారి లో రాకపోకలకు అనుమతి ఇస్తారు. ఇప్పటి కే రూరల్ పోలీసులు ఇటు జెడ్ మేడపాడు వంతెన వద్ద, మండపేట మెహర్ వైపు బైపాస్ వంతెన వద్ద హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేశారు.

శారీరక వికాసానికి యోగ దోహదం

మండపేట (మనసులో మాట) 16.. శారీరిక మానసిక, వికాసానికి యోగ ప్రణామం వంటివి ఎంతగానో ఉపయోగపడతాయని ప్రముఖ యోగ అధ్యాపకులు డి. వంశీ అన్నారు. దాసరి శిక్ష తరగతుల బలంగా మండల కేంద్రం కపిలేశ్వర పురం శాఖ గ్రంధాలయం వద్ద శనివారం పలు పాఠశాల విద్యార్థులకు యోగాపై శిక్షణ ఇచ్చారు. ప్రస్తుత యాంత్రిక జీవన విధానంలో మనిషి అనేక ఒడిదుడుకులకు, ఒత్తిడిలకు గురవుతున్నారని, వాటి నివారణకు యోగా, ప్రణాయామం,ఆసనాలు రోజువారి జీవన విధానంలో ఒక భాగంగా అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంధాలయ అధికారిని దానేటి శివకుమారి, గ్రామస్తులు, పలు పాఠశాల చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

పరాభవనామ సంవత్సరం వైశాఖమాసంలో

ఆఖరి శనివారం - పోటెత్తిన భక్తులు



మండపేట (మనసులో మాట) మే 16.. మాండవ్యపురంలో వేంచేసియున్న శ్రీదేవి-,భూదేవి,సమేత శ్రీ వేంకటేశ్వర స్వామికి ఆలయ అర్చకులు విశేషపూజలు నిర్వహించి వేకువజామునే నైవేద్యాలు సమర్పించి తొలిహారతి ఇచ్చారు. ఈమాసంలో వచ్చే శనివారాలు విష్ణుమూర్తి ఆరాధనకు అత్యంత విశిష్ఠమైనవి.శ్రీహరి అనుగ్రహం పొందడానికి ముఖ్యంగా రావిచెట్టు ప్రదిక్షణలు,విష్ణుసహస్ర పారాయణ,పూజలు నిర్విహించడంవల్ల సకల సంపదలు కలుగుతాయని భక్తుల నమ్మకం.అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.ఈరోజు బిజెపి నాయకులు ,మాజీ ఎంపీ రాజ్యసభ సబ్యులు టిజీ వెంకటేష్ పుట్టినరోజు సంధర్భంగా ఆలయ చైర్మన్ వాకచర్ల వీరవెంకట సత్యనారాయణ గుప్తా,ఆయన పేరున విశేష పూజలు నిర్వహించి ప్రసాదవితరణ చేశారు. ఆలయకమిటీ కోన ఉషాకుమారి, బి.ప్రసాద్, పట్నాలనాగేశ్వరరావు,కోడూరి శ్రీనివాసరావు పర్యవేక్షించారు. ఆలయకమిటీ భక్తలకు నుదుట తిరునామం, పెట్టారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు,భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసారు గుమస్తా సురేంద్ర,సేవకులు పాల్గొన్నారు.

జిల్లాను సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం..

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ (మనసులో మాట) మే 16.. కాకినాడ ఆనంద భారతీ గ్రౌండ్స్ లో కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తదితరులు ముఖ్య అతిదులుగా పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం తో పాటు ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతోందని, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.

శనివారం ఉదయం కాకినాడ నగరంలోని ఆనంద భారతి గ్రౌండ్‌లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం కాకినాడ పట్టణ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తదితరులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత జిల్లా కలెక్టర్ అందరిచేత స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం ప్లాస్టిక్‌ను నిషేధిద్దాం అనే నినాదాలతో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాకినాడ పట్టణ వాసులకు పర్యావరణ సహిత జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగర పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి నిషేధం అనే ఇతి వృత్తంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్లాస్టిక్‌ను ఎక్కువగా వాడే సాధారణ ప్రజలు ఇందులో బాధ్యతగా పాలుపంచు కోకపోతే నిషేధం విజయవంతం కాదన్నారు.

నిత్యజీవితంలో ప్లాస్టిక్ కవర్లకు బదులుగా, మార్కెట్‌కు వెళ్లేటప్పుడు పూర్వం లాగే ప్రతి ఒక్కరూ గోనె సంచి లేదా బట్ట సంచిని వెంట తీసుకువెళ్లే అలవాటును తిరిగి ప్రారంభించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. మనం నిర్లక్ష్యంగా బయట పారేసే ప్లాస్టిక్ కవర్లు డ్రైనేజీల ద్వారా సముద్రంలోకి చేరి, అక్కడ మైక్రో ప్లాస్టిక్ గా మారి చేపల ద్వారా తిరిగి మన శరీరాల్లోకే చేరుతున్నాయని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్లాస్టిక్ కాలుష్యం వల్ల ఈ రోజుల్లో అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పాటు, చివరకు క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాలు వస్తున్నాయని శాస్త్రీయ పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ మహమ్మారిని అరికట్టే మార్పు మన ఇంటి నుంచే మొదలు కావాలని, కార్పొరేషన్ పరిధిలోని ప్రతీ కుటుంబం ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించడానికి సంకల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ బృహత్తర కార్యక్రమానికి కార్పొరేషన్ సిబ్బంది పూర్తి సహకారం అందిస్తారని తెలుపుతూ ప్లాస్టిక్ నిషేధానికి మద్దతు ఇస్తున్న ముఖ్యమంత్రి కి, స్థానిక ప్రజా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

శాసన మండలి సభ్యుడు పేరాబత్తుల రాజశేఖరం మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను సమాజం నుండి పారద్రోలడం కేవలం చట్టాలు, నిబంధనల ద్వారా సాధ్యం కాదని, ప్రజా చైతన్యం, స్వీయ నియంత్రణతోనే ప్లాస్టిక్ రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్లాస్టిక్ నివారణపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తీసుకున్న నిర్ణయాలు ఎంతో అభినందనీయమన్నారు. మైక్రో ప్లాస్టిక్ శరీరంలోకి చేరడం వల్ల క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాలు ఏ విధంగా వస్తున్నాయో జిల్లా కలెక్టర్ చాలా స్పష్టంగా వివరించారని పేర్కొన్నారు. మార్కెట్‌లో ఐదు రూపాయలు ఇచ్చి ప్లాస్టిక్ కవర్లు కొనే పరిస్థితి మారి, పూర్వ కాలంలో లాగా ప్రతి ఒక్కరూ ఇంట్లోనే గుడ్డ సంచీలను తయారు చేసుకుని, షాపులకు వెళ్లేటప్పుడు వాటినే ఉపయోగించే రోజులు మళ్లీ రావాలని ఆయన పిలుపునిచ్చారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు ఉదయాన్నే వచ్చి సేకరిస్తున్న తడి చెత్త, పొడి చెత్తను ప్రజలు ఇళ్ల వద్దే వేరు చేసి ఇవ్వగలిగితే ప్లాస్టిక్ రీసైక్లింగ్‌కు సులభమవుతుందని ఎమ్మెల్సీ తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని మూలాల్లోనే అరికట్టేందుకు మున్సిపల్ అధికారులు హోల్‌సేల్ డీలర్లు, విక్రయించే షాపులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఉత్పత్తి మరియు సరఫరా దశలోనే దీనిని నివారించాలని సూచించారు.

ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ సమాజానికి ఇల్లే పునాది అని, వంటింట్లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాల్సిన బాధ్యత మొదట మహిళలపైనే వుందని, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు మహిళలే ముందంజ వేయాలని పిలుపు నిచ్చారు. పూర్వం ఇళ్లల్లో ప్లాస్టిక్ వస్తువులు ఉండేవి కావని, అందరూ స్టీల్ పాత్రలు, మట్టి పాత్రలు లేదా గుడ్డ సంచులనే వాడేవాళ్ళమని గుర్తుచేశారు. కానీ నేడు ఉదయం లేచినప్పటి నుండి పాలు, కూరగాయలు, నిత్యావసర వస్తువుల కోసం ప్రతిదానికీ ప్లాస్టిక్ కవర్లపైనే ఆధార పడుతున్నామని, ఈ అలవాటు మారాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే పిల్లలకు కూడా ప్లాస్టిక్ వల్ల వచ్చే నష్టాలను చిన్నప్పటి నుంచే వివరించా లన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది వీధుల్లోకి వచ్చి తడి చెత్త, పొడి చెత్త సేకరిస్తున్నప్పుడు, మనవంతు బాధ్యతగా ప్లాస్టిక్ వ్యర్థాలను విడిగా వేరు చేసి అందించినప్పుడే రీసైక్లింగ్ సక్రమంగా జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో మన కాకినాడ నగరం ముందంజలో ఉండాలని, అందుకోసం మహిళలందరూ ఒక సంకల్పంతో ముందుకు రావాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పిలుపు నిచ్చారు.కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో చేపట్టిన జన్మభూమి, క్లీన్ అండ్ గ్రీన్ వంటి కార్యక్రమాల ద్వారా పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన, పచ్చదనంతో నిండిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ఎన్నో సంవత్సరాలుగా ప్రచారం కొనసాగు తున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యంతోనే పూర్తి ఫలితాలు సాధ్యమవుతాయని ఎమ్మెల్యే కొండబాబు అన్నారు. కాకినాడ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కే.టీ సుధాకర్, ఎస్ ఈ పి వెంకట్రావు, హెల్త్‌రణ్ ఆఫీసర్ డా.పృథ్వి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్'లో అరుదైన శస్త్రచికిత్స

- హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తరహాలో వైద్యం

కాకినాడ (మనసులో మాట) మే 16.. కాకినాడ మెడి కవర్ ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను శనివారం విజయ వంతంగా చేశారు. తలలోని రక్త నాళాలకు రక్తం గడ్డకట్టి ఉన్న వైద్యాన్ని తలకు ఎటువంటి గాయం చేయకుండా ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా వారు నిర్వహించారు. ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను మెడికల్ ఆసుపత్రి సెంటర్ హెడ్ ఎన్. అంజిబాబు శనివారం ఆసుపత్రిలో విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల తిరగడం, బాధించడం ఎక్కువగా రావడంతో ఒకరు (పేరు గోప్యంగా ఉంచమని కోరారు) ఆసుపత్రికి వచ్చారన్నారు. దీనికి సంబంధించి ఆసుపత్రి న్యూరో విభాగానికి చెందిన వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి (ఎండో వ్యాస్కులర్ సర్జరీ) శస్త్ర చికిత్స చేయాలని వారితో చెప్పారన్నారు. ఆ తర్వాత వారు బెంగుళూరు ఆస్పత్రులకు వెళ్లి వైద్యం పొందగా వారు కూడా తాము చెప్పిన పద్ధతిలోనే శస్త్ర చికిత్స చేయాలని చెప్పడంతో తిరిగి మెడి కవర్ ఆసుపత్రికి తీసుకు వచ్చారన్నారు. రోగికి అన్ని సిద్ధం చేసి (తొడ నుండి తలకు వైరు ద్వారా) ఇంటర్వెన్షిన్ రేడియాలజీ అనే పద్ధతిలో వైద్యం చేసినట్లు చెప్పారు. రోగి ఆరోగ్యంగా ఉన్నారని బిపి, గుండె పనితీరు బాగున్నట్లు అంజిబాబు చెప్పారు. ఈ తరహా వైద్యం హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై వంటి సిటీలలో ఉండేదని ప్రస్తుతం ఆ తరహా వైద్యం మెడి కవర్ ఆసుపత్రిలో అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ సమావేశంలో వైద్యులు లింగోలు చందు, కృష్ణ భాస్కర్, శ్రవణ్, అజయ్ రాకేష్, అరవింద్, రత్న మానిక, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు బ్రిడ్జి పై ఘోర ప్రమాదం..

- ఉపాధి కూలీలపై దూసుకెళ్లిన టిప్పర్ - నలుగురు మృతి - ఇద్దరుకి తీవ్ర గాయాలు

- రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ఆదేశాలతో బాధితులకు అండగా నిలిచిన టిడిపి నాయకులు

కాకినాడ (మనసులో మాట) మే 16.. కాకినాడ రూరల్ మండలంలో కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ఉపాధి పనులకు వెళు న్న కూలీలపై టిప్పర్ లారీ ఢీకొని నలుగురు అక్కడికక్కడే మృతి చెందడం అత్యంత విషాదకరమని , మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారని రాజ్యసభ సభ్యుడు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పడి వెంకటేశ్వరరావు టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు శనివారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు కార్యాలయ ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు సంఘటన స్థలానికి హుటా హుట్టిన చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడున్న అధికారులతో సంఘటన వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సంఘటనలో మృతిచెందిన వాసంశెట్టి సత్యవతి పాలిక కృష్ణవేణి ,కాదా చిట్టమ్మ ,చెల్లూరి అన్నవరం కుటుంబ సభ్యులను కాకినాడ జనరల్ హాస్పిటల్ లోని మార్చరి వద్ద పలకరించి వారిని ఓదార్చారు. ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని వారికి ఎమ్మెల్సి తరుపున వారికి భరోసా ఇచ్చారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సహాయం కూడా అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని వారికి తెలిపారు. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తీవ్ర గాయాలు పాలైన పాలిక నాగమణి ,మట్టపర్తి అరుణ్ కుమారి లను కూడా వారు పరామర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి మాట్లాడుతూ ఈ ఘటన లో నలుగురు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు విచారం వ్యక్తం చేయడం జరిగిందని మేకా లక్ష్మణ్ మూర్తి తెలిపారు. అలాగే మృతుల కుటుంబాలకు అండగా ఉంటూ ప్రభుత్వ పరంగా అన్ని విధాలాగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని బాధ్యత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. బాధ్యత కుటుంబాలకు ప్రభుత్వ పరంగాను పార్టీ పరంగాను అండగా నిలవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాసుమేను మంగ గంగాధర్ యాదవ్, వినాయక రావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రజల కొరకు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ ఏర్పాటు

- కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడ (మనసులో మాట) మే 16.. ధాన్యం కొనుగోలు అత్యవసర వైద్య సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాలు, భూ ఆక్రమణలు, భూ దందాలకు పాల్పడడం, అనధికార లే ఔట్లు, ఆకతాయిల బెదిరింపులు మొదలగు ఫిర్యాదు లకు ప్రజలు నేరుగా 9849903879 నంబర్ కు కాల్ చేసి గాని, వాట్సప్ ద్వారా గాని ఫిర్యాదు చేయవచ్చు అని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధీర ప్రసాద్ ఒక ప్రకటన లో శనివారం తెలిపారు.

కాకినాడ కలెక్టరేట్ లో 24/7 పద్ధతిలో ప్రత్యేక కాల్ సెంటర్ నిర్వహణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా వేగవంతంగా అందించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారించేందుకు కాకినాడ కలెక్టరేట్‌లో ప్రత్యేక ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటరును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆ ప్రకటనలో తెలిపారు.

కాకినాడ జిల్లా లో ఇక ధాన్యం కొనుగోలు, అత్యవసర వైద్య సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాలు, భూ ఆక్రమణలు, భూ దందాలకు పాల్పడడం, అనధికార లే ఔట్లు, ఆకతాయిల బెదిరింపులు, ఎటువంటి ఫిర్యాదుల కైన ప్రత్యేక నెంబర్ 9849903879 కు జిల్లా వాసులు ఫోన్ చేసి ఫిర్యాదు చేయ వచ్చని కలెక్టర్ వివరించారు , అలానే వాట్సప్

ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. కాకినాడ కలెక్టరేట్ లో ఈ హెల్ప్‌లైన్ 24 గంటలు, వారంలో 7 రోజులు నిరంతరం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలపై హెల్ప్‌లైన్ నెంబర్ ద్వారా, వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కాల్ సెంటర్‌లో సిబ్బంది ప్రతి కాల్‌ను స్వీకరించి, సంబంధిత శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించి అప్రమత్తం చేయడంతో పాటు సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి వెంటనే పరిష్కరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని అని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నిరాకరణ, చికిత్సలో ఆలస్యం, ప్రభుత్వ సేవల కోసం ఎవరైనా డబ్బులు అడిగిన సందర్భాలు, ప్రస్తుత ధాన్యం కనుగోలు సీజన్‌కు సంబంధించిన సమస్యలు, ప్రకృతి వైపరీత్యాలు, భూ ఆక్రమణలు, అక్రమ లైఔట్లు నిర్మాణం, ఇతర ఆకాతయులు బెదిరింపులు, అనధికార లే ఔట్లు వంటి ప్రజా సమస్యలు, అభ్యర్థనలు, ఫిర్యాదులు ఈ నెంబర్‌కు నేరుగా ఫోన్ చేసి గాని, వాట్సాప్ నంబర్ కు కూడా తెలియజేయ వచ్చని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా అవినీతి సంబంధిత ఫిర్యాదుల కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అవినీతి నిరోధక టోల్ ఫ్రీ నెంబర్ 14400 ను కూడా ప్రజలు వినియోగించు కోవచ్చని ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ జిల్లా ప్రజల పక్షాన నిలిచి, ప్రజలకు మేలు చేసే ప్రతి అంశాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి పరిష్కారానికి తగిన చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను 9849903879 నెంబర్ కు ఫోన్ చేసి గాని, వాట్సప్ ద్వారా తెలియజేసి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆ ప్రకటన లో విజ్ఞప్తి చేసారు.

లారీ ప్రమాదం మృతి చెందిన వారి అంత్యక్రియలకు...

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం...

కాకినాడ (మనసులో మాట) మే 16.. చిడిగ సమీపంలోని బ్రిడ్జి వద్ద లారీ డి కొన్న సంఘటన లో మరణించిన కుటుంబాలకు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సొంత నిధులతో తక్షణ ఆర్థిక సహాయం గా వారి అంత్య క్రియలకు లక్ష రూపాయలు శనివారం ప్రకటించి తనయుడు ద్వారా అందించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ శనివారం ఉదయం చిడిగ గ్రామం వద్ద ఉన్న బ్రిడ్జి సమీపంలో జరిగిన లారీ దుర్ఘటనలో ఉపాధి హామీ శ్రామికులు శనివారం మరణించడం చాలా బాధాకరం మని ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. లారీ ప్రమాద

ఘటనపై సంఘటన స్థలానికి చేరుకుని పర్యవేక్షించి అనంతరం కాకినాడ ప్రభుత్వ సామాన్య (జి జి హెచ్) ఆసుపత్రి నందు మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే తనయుడు పంతం నానాజీ తనయుడు సందీప్ పరామర్శించారు .కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తాను ప్రకటించిన ఆర్థిక సహాయం వారి అంత్య క్రియలకు లక్ష రూపాయల చెక్కులను సదరు కుటుంబాలకు శనివారం అంద చేసారు.అలాగే క్షతగాత్రులను వారి కుటుంబాలను పరామర్శించి వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి అధికారులను ఆయన విజ్ఞప్తి చేసారు.

వానపల్లిలో మొక్కజొన్న

రైతులు నిరసన

- మద్దతు గా వైసీపీ

కొత్తపేట(మనసులో మాట) మే 16.. మొక్కజొన్నను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో సహకార సంఘం వద్ద మొక్కజొన్న రైతులు శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వంలో సొసైటీలు ద్వారా కొనుగోలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కష్టపడి పండించిన పంటను దళారులు సగం రేటుకు కొనుబడి చేస్తున్నారని ఆరోపించారు. రైతు తీవ్రంగా నష్టపోతున్నారని. తక్షణమే కూటమి ప్రభుత్వం కేంద్రం ప్రకటించిన ధరకే పంటను కొనుగోలు చేయాలని రైతులు, వానపల్లి వైఎస్ఆర్ సిపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం అధ్యక్షుడు పెదపూడి బాబ్జి, మాజి డీసీసీబీ డైరెక్టర్ బండారు సత్తిరాజు, అప్పారి వీరన్నశెట్టి , ఇసుకపట్ల సునీల్, గొల్లపల్లి శ్రీనివాస్, కొటికలపూడి జగపతి, వనుము నాగేంద్ర,గనిశెట్టి అమ్మన్నాయుడు,గని శెట్టి విఘ్నేశ్వరరావు పాల్గొన్నారు.

కాకినాడ కలెక్టరేట్ లో

స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

కాకినాడ (మనసులో మాట) మే 16.. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో డిఆర్ఓ డా.టి.తిప్పేనాయక్ పౌరసరఫరాల వికాస సంస్థ అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతుల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని పరిసరాలను, రోడ్లను శుభ్రం చేశారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల సింగిల్ యూస్ ప్లాస్టిక్ పూర్తి నిషేధం అనే థీమ్ తో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా డీఆర్వో మానవహారం నిర్వహించి, అందరిచేత స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, వికాస పీడీ కె.లచ్చారావు, ఇన్చార్జి డీఎస్ఓ ప్రసన్న లక్ష్మి దేవి కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై

చర్యలు

-మంత్రి పార్థసారథి

నూజివీడు/ఏలూరు, మే, 16(మనసులో మాట).. పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి హెచ్చరించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు బాపునగర్ కు విచ్చేసిన మంత్రి స్థానిక ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు పారిశుద్ధ్యం, డ్రైనేజి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ ప్రాంతంలో దెబ్బతిన్న డ్రైనేజీలను మంత్రి పరిశీలించారు.ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ నూజివీడు పట్టణంలో ఎక్కడా అపరిశుభ్ర పరిస్థితులు కనపడకూడదని, డ్రైన్లలో పూడిక తీసి మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు.ప్రతీ వార్డ్ లోను ప్రతీరోజు పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తలను సేకరించాలన్నారు. రోడ్లపై చెత్తను ఏరోజుకారోజు తొలగించాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మునిసిపల్ కమీషనర్ ప్రతిరోజూ ఉదయాన్నే పట్టణంలో పర్యటించి పరిశీలించాలని పారిశుద్ధ్యంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే వెంటనే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని మంత్రి పార్థసారధి అధికారులను హెచ్చరించారు.

జిల్లాలో 528 విద్యాసంస్థల బస్సులపై నోటీసులు జారీ

ఏలూరు, మే, 16(మనసులో మాట).. ప్రైవేటు విద్యాసంస్థల బస్సులు ఎటువంటి ప్రమాదాలకు గురికాకూడదనే ఉద్దేశముతో రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా వ్యాప్తముగా వాహన తనిఖీ అధికారులతో కూడిన 5 తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థల పాఠశాలలు, కళాశాలల బస్సుల ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం ప్రకటనలో తెలిపారు.

ఈ తనిఖీల్లో భాగముగా జిల్లాలో మొత్తం 849 విద్యాసంస్థల బస్సులు ఉండగా, ఈనెల ఒకటవ తేదీ నుంచి 15 తేదీ నాటికి వాహన తనిఖీ అధికారులు జిల్లాలోని 78 ప్రైవేటు విద్యాసంస్థలలోని 707 (84 శాతం) బస్సులను తనిఖీ చేసి, 179 (21 శాతం) బస్సులకు అనుమతులు ఇవ్వగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణముగా లేని 528 బస్సులకు సంభందించి ఆయా యాజమాన్యాలకు నోటీసులు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు.

నోటీసులు అందుకున్న యాజమాన్యాలు రవాణా శాఖ సూచించిన భద్రతా ప్రమాణాలను వారి బస్సుల్లో సరిచేసుకుని, బస్సులకు ఏటీఎస్ ద్వారా ఫిట్నెస్ సర్టిఫికెట్ను ఈనెల 25 లోపు పొందాలని, లేనియడల కేసులు నమోదు చేయడముతో పాటూ బస్సులను సీజ్ చేయడము జరుగుతుందని సామజిక మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు తెలియచేస్తున్నామన్నారు.

కొవ్వూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- రోగులకు మెరుగైన వైద్య సేవలు, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి : జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: కొవ్వూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, పీజీ సీనియర్ వైద్య విద్యార్థులతో మాట్లాడి వైద్య సేవల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. అదే సమయంలో వైద్య సేవల కోసం వచ్చిన రోగులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సదుపాయాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. వైద్య సేవలు అందించే విధానం, పరిశుభ్రత నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నట్లు తన పరిశీలనలో గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే అక్కడక్కడ కొన్ని లోపాలు గుర్తించామన్నారు.

ఇన్ పేషెంట్ లకు సహాయకులుగా వచ్చే వారి కోసం ఖాళీగా ఉన్న గదులను కేటాయించాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులను రెండు వారాల్లో పూర్తి చేయాలని సూచించారు.వైద్య పరీక్షలు, ఎక్స్‌రే సేవల నిర్వహణపై కూడా కలెక్టర్ సమీక్షించారు. కొంత మంది అవసరం లేకపోయినా ఎక్స్‌రే తీస్తేనే ప్రయోజనం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎక్స్‌రే అనేది రేడియేషన్‌తో కూడుకున్నదని, కేవలం వైద్యుల సూచన మేరకు అవసరమైన క్రిటికల్ కేసులలో మాత్రమే ఎక్స్‌రేలు చేయాలని స్పష్టం చేశారు. రోగి ఆరోగ్య పరిస్థితిని బట్టి మాత్రమే వైద్యులు నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో టీబీ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. టీబీ లక్షణాలు గుర్తించిన వారు వైద్యుల సూచన మేరకు మందులు వాడితే పూర్తిగా కోలుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఇతర రక్త పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలను కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి సందర్శనలో భాగంగా వైద్య సేవల కోసం వచ్చే వారికి అందుతున్న సేవల వివరాలు, వారితో పాటు వచ్చే సహాయకుల పరిస్థితులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రి సందర్శనలో భాగంగా రికార్డుల నిర్వహణ, యాప్‌లలో నమోదు ప్రక్రియ, మందుల సరఫరా, ఔషధాల నిల్వలు, శానిటేషన్ నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ కీర్తి చేకూరి పరిశీలించారు. అలాగే వివిధ వార్డులను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. డ్యూటీలో ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది హాజరు, సేవల నిర్వహణ విధానం వంటి అంశాలను వ్యక్తి గతంగా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎం పద్మ, తహసీల్దార్ డీ దుర్గా ప్రసాద్, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్, రెడీమేడ్ ఫర్నిచర్ వినియోగంతో వీధిని పడ్డ వడ్రంగి పనివారు...

ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి...

- తూర్పు గోదావరి జిల్లా కార్పెంటర్ సంఘం అధ్యక్షులు దేవగుప్త శ్రీనివాస్...

- వడ్రంగి పనివార్ల నూతన సంఘ జిల్లా ఉపాధ్యక్షులుగా కోటిపల్లి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక..



మండపేట (మనసులో మాట) మే 16.. మండపేట శ్రీ కామాక్షి ఏకాంబేశ్వర కమ్యూనిటీ హాల్ లో వడ్రంగి వృత్తి పనివార్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం జిల్లా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి జిల్లా కార్పెంటర్ సంఘం నాయకులు దేవగుప్త శ్రీనివాసు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా నూతనంగా ఏర్పడిన సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా వడ్రంగి పనివార్ల సంఘ నూతన కమిటీ ఎన్నిక జరిగింది.జిల్లా ఉపాధ్యక్షులుగా కోటిపల్లి కృష్ణమాచార్యులు. (కృష్ణ)ను,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రామోజు కృష్ణ, కమిటీ సభ్యులుగా ఓడారి అయ్యప్ప ను జిల్లా నాయకులు ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. జిల్లా కార్పెంటర్ సంఘం జిల్లా నాయకులు దేవగుప్త శ్రీనివాసు మాట్లాడుతూ చేతి వృత్తుల్లో చెక్కతో ఇళ్లు, ఫర్నిచర్ ఇతర ఉపయోగకరమైన వస్తువులను తయారుచేసే నైపుణ్యం కలిగిన హస్తకళాకారులు వడ్రంగి పనివాళ్ళు. సాంప్రదాయకంగా ఈ వృత్తిని విశ్వబ్రాహ్మణులు కులవృత్తిగా చేస్తారు, కానీ ప్రస్తుతం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి వారు సైతం ఈ వడ్రంగి వృత్తి చేయడం వల్ల తమ కుటుంబాలు రోడ్లు పడుతున్నాయని, వడ్రంగి పని చేసే వారు కనుమరుగవుతున్నారని ఈ మధ్యకాలంలో ప్లాస్టిక్, రెడీమేడ్ వస్తువులు,పివిసి, గ్రానైట్ వంటి రెడీమేడ్ ఫర్నిచర్లు రావడం వల్ల ఒక కులవృత్తిగా చిన్నప్పటినుండి నేర్చుకుని నేటి ఈ రంగంలో పనులు లేక వడ్రంగి పనివాళ్ళు తీవ్రమైన పేదరికం అనుభవిస్తున్నారని, చేతి వృత్తి వడ్రంగి పరివార్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.ఇళ్ల నిర్మాణంలో, ముఖ్యంగా ప్లైవుడ్ చెక్క పనులలో వీరి పాత్ర అత్యంత కీలకం అని అటువంటి వారికి ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ఫర్నిచర్ లు వర్కర్స్ వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తూర్పు గోదావరి జిల్లా కార్పెంటర్ సంఘం నాయకులు దేవగుప్త శ్రీనివాసు ఆవేదన వ్యక్తం తెలిపారు. రానున్న రోజుల్లో వడ్రంగి పనివాళ్ళు యూనియన్ గా ఏర్పడి కార్పెంటర్స్ కి ప్రతి ఒక్కరు తోడుగా నిలవాలని తెలిపారు. తూర్పుగోదావరి మండపేట పట్టణం నుండి నూతనంగా ఏర్పడిన సభ్యులకు రానున్న రోజుల్లో ప్రతి కార్పెంటర్స్ కి ఎటువంటి సమస్య వచ్చిన వారి కుటుంబానికి అండగా నిలబడి వాట్ సమస్యను పరిష్కరించి యూనియన్ ని బలోపేతం చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి జిల్లా నాయకులు ప్రమాణ స్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కామాక్షి వడ్రంగి యువజన సంఘం అధ్యక్షులు గోడి సుబ్రహ్మణ్యం, వేముల శ్రీరామ్ మూర్తి, విన్నకోట రాధాకృష్ణ, వీరమల్ల శ్రీనివాసు, తాళబత్తుల ప్రభాకర్ రావు, గొల్తి శ్రీను, కోటిపల్లి రాంబాబు మాస్టారు, కాగితవు వీరబ్రహ్మం, తామరపల్లి సూరిబాబు, యిలి చిన్ని, పొన్నాడ సత్తిబాబు, దార్ల నాగు, అరిపిరలా నానాజీ, సింహాద్రి వీరబాబు, కొమ్ముజు బుల్లి, శ్రీ కామాక్షి వడ్రంగి యువజన సంఘం పట్టణ కార్పెంటర్స్ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.....

విద్యార్థుల డేటా తొలగింపు న్యాయ సూత్రాలకు విరుద్ధం

కాకినాడ (మనసులో మాట) మే 16.. కాకినాడ జిల్లా మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా అలాగే సంబదిత పాఠశాల యజమానుల అనుమతులు లేకుండా యూడిఐఎస్ఈ పోర్టల్లో నమోదైన విద్యార్థుల వివరాలను తొలగించడం, మార్పులు చేయడం చాలా దారుణమని ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ ఫెడరేషన్ నేతలు శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీనిపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు. కాకినాడ అశోక్ నగర్లో ఉన్న ఎంఎస్ఎన్ విద్యాసంస్థల్లో ఫెడరేషన్ ఆధ్వర్యంలో విలేకరులతో సమావేశం జరిగింది. దీనికి సంబంధించి వివరాలను వారు వెల్లడించారు. కోర్టు 2021లో ఇచ్చిన ఆదేశాలు కూడా వ్యతిరేకంగా ఉన్నాయని పాఠశాల యజమానులు పేర్కొన్నాయి. విద్యార్థుల డేటా అనేది ఆయా ప్రైవేట్ విద్యాసంస్థల పరిపాలన, డిజిటల్ రికార్డులలో ముఖ్య భాగమై ఉండగా ఆ సంబంధిత యాజమాన్యానికి సమాచారం ఇవ్వకుండా ఏ అధికారైన దాని తొలగించడం లేదా మార్పులు చేయడం న్యాయ సూత్రాలు విరుద్ధమని వారు తెలిపారు. డేటాలో అక్రమ జోక్యం వల్ల పాఠశాలల విద్యార్థుల సంఖ్య, అకడమిక్ పరిపాలన, ప్రభుత్వ అనుమతులు, గణాంకాలు, ఇతర చట్టబద్ధ ప్రక్రియలు తీవ్రంగా ప్రభావి తమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే జోక్యం చేసుకొని ప్రైవేట్ పాఠశాలలకు డేటా మార్పులు చేయవద్దని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే కోర్టు ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఫెడరేషన్ నాయకులు కాకినాడ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ బేగ్, కార్యదర్శి జీ సుశీల, కాకినాడ రూరల్ కార్యదర్శి ఆర్వి రమణ మూర్తి, కాకినాడ రూరల్ అధ్యక్షుడు హుస్సేన్ షా, సామర్లకోట అధ్యక్షుడు ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, రాష్ట్ర న్యాయ సలహాదారుడు ఎం. శ్రీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో బడి పిలుస్తుంది

రౌతులపూడి(మనసులో మాట)మే 16 : మండలంలోని రౌతులపూడి గ్రామంలో బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం లక్ష్యంగా ఈ బడి పిలుస్తుంది కార్యక్రమం అని రౌతులపూడి మండల విద్యాశాఖ అధికారులు గాడి కొండబాబు, సతీష్ బాబు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి లో బడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదట ప్రాధాన్యత విద్యపై పెట్టారని కార్పొరేట్ స్థాయి పాఠశాలలో లాగే ప్రభుత్వ పాఠశాలలో విద్య ఉంటుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని సలీం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంటి మల్ల సత్తిబాబు, తలుపులురాజు, శివ సీఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించే దిశగా బొమ్మూరులో 'సాసా' కార్యక్రమం శ్రీకారం

- సా-సా ప్రతిజ్ఞతో ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి సంకల్పం
- ప్లాస్టిక్ రహిత రాష్ట్ర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ కీర్తి చేకూరి
- తడి పొడి చెత్త వేరు చేసి అందిస్తే గ్రామాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం : ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- చెత్తను ఆదాయ వనరుగా మలచుకోవాలి : కమిషనర్ రాహుల్ మీనా

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కలిగిన "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. తడి చెత్త నుంచి సంపద సృష్టించే విధానాలను గ్రామస్థాయిలో ఆచరణలోకి తీసుకురావాలని, ఇందుకు సంబంధించి వినూత్న ప్రతిపాదనలు సిద్ధం చేసి అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర (సా.సా.) కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలోని బొమ్మూరు గ్రామంలోని ఎస్డబ్ల్యూపీసీ షెడ్ వద్ద "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" అనే థీమ్‌తో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ బొమ్మూరు సహా చుట్టు పక్కల గ్రామాల నుంచి సేకరించే తడి, పొడి చెత్తను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ లేదా ఇతర ఉత్పత్తులను తయారు చేసి ఆదాయ వనరులను పెంచుకోవచ్చన్నారు. మార్కెట్ ప్రాంతాలు, ఇంటింటి నుంచి సేకరించే తడి, పొడి చెత్తను తప్పని సరిగా వేర్వేరుగా సేకరించి యూనిట్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

చెత్త సేకరణ సిబ్బంది ఏ రోజు, ఏ సమయానికి ఇంటికి వస్తారో ప్రజలకు ముందుగానే తెలియ జేయాలని, ఆ సమయంలో గృహ యజమానులు తడి, పొడి చెత్తను విడివిడిగా అందించేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై కనిపించే చెత్త సంస్థల వల్ల కాకుండా ప్రజల నిర్లక్ష్యంతోనే పేరుకు పోతుందని గుర్తించాలన్నారు. సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌కు సంబంధించిన స్టార్టప్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, 45 రోజుల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకు రానున్నట్లు తెలిపారు. జూన్ 25 నాటికి చెత్త నుంచి సంపద సృష్టించే యూనిట్ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారని కలెక్టర్ కీర్తి చేకూరి చెప్పారు. ప్రతి రోజూ సుమారు 20 మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెస్ చేసి వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. లెగసీ వేస్ట్ కంటే ప్రతి రోజూ సేకరించే వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించే విధంగా చర్యలు చేపడతామని వెల్లడించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ 2014-19 మధ్య కాలంలో నియోజకవర్గ పరిధిలోని 21 గ్రామాల్లో సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. వెంకట నగరం గ్రామంలో అమలు చేసిన నమూనాను ఇతర గ్రామాల్లో కూడా విస్తరించామని చెప్పారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంతో పాటు చెత్త నుంచి సంపద సృష్టి లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అలాగే ప్రజలకు తక్కువ ధరలో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు 32 డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి రూ.2లకే 20 లీటర్ల నీటిని అందించే విధానాన్ని అమలు చేశామన్నారు. ప్రస్తుతం ఈ యూనిట్లు, వాటర్ ప్లాంట్లు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని, శాటిలైట్ సిటీలో ఆధునిక వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసి చెత్త నుంచి సంపద సృష్టించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ గ్రామాల్లో ఉత్పత్తయ్యే చెత్తను శాస్త్రీయ విధానంలో నిర్వహిస్తే ఆదాయ వనరులు పెరుగుతాయని తెలిపారు. తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారీ, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించడంలో సహకరించాలని కోరారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర (సా-సా) ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, తడిపొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను రోడ్లపై వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శాంతమణి, ఎంపీడీఓ ఆర్మ్ స్ట్రాంగ్, తహశీల్దార్ శ్రీనివాస్, మండల టీడీపీ అధ్యక్షుడు మత్స్యేటి శివ సత్య ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి జీవీవీ కాశి విశ్వనాథ్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు భీమరశెట్టి రమేష్, కామిని భాస్కర చౌదరి, అడ్డాల శ్రీను, రాయుడు సునీల్, గ్రామ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో తుని నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతా..

తుని (మనసులో మాట) మే 16.. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర స్ఫూర్తితో తుని నియోజకవర్గం ఆదర్శ నియోజవర్గంగా నిలుపుతామని ఈబృహత్తర కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య పిలుపు నిచ్చారు. కాకినాడ జిల్లా, తొండంగి మండలం, గోపాలపట్నంలో మాజీ సర్పంచ్ యడ్ల సూరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈసందర్భంగా స్వచ్ఛాంధ్ర ర్యాలీని ప్రారంభించిన యనమల దివ్య ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు తీసుకున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యురాలు ఇండిగబల్లి లోవ కుమారి,

ఎర్రబెల్లి సూర్యప్రకాష్ ,యడ్ల వెంకటేశ్వరరావు ,బెక్కం మురళీకృష్ణ, జనసేన నాయకుడు గోడే గంగాధర్, తెలుగు మహిళ అధ్యక్షురాలు కుమిలి కృష్ణవేణి, యడ్ల అప్పలరాజు ,యడ్ల సురేష్ కుమార్, బెక్కం సురేష్ కుమార్ , చిట్రా శ్రీరామ సుబ్రహ్మణ్యం , పలివెల లక్ష్మణ్ ,మారేడుపూడి కోటేశ్వరరావు , పలివెల రమణ ఉండ్రాసపు మురళి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

- వరల్డ్ బ్లడ్ ప్రెషర్ డే సందర్భంగా..

- జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి బ్లడ్ ప్రెషర్ పరీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు వరల్డ్ బ్లడ్ ప్రెషర్ డే సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేక బ్లడ్ ప్రెషర్ పరీక్షలను జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్య పరిస్థితులపై వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు. పోలీసు విధుల్లో ఒత్తిడి అధికంగా ఉండే నేపథ్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఎస్పీ తెలిపారు. విధులతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకున్నారు.

మలికిపురంలో ఈనెల 18న జరిగే

భారీ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలి

- క్రైస్తవ జేఏసి

రాజోలు మే 16, మనసులోమాట: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో ఈ నెల 18న జరిగే భారీ శాంతి ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేయాలని క్రైస్తవ జేఏసి నాయకులు పిలుపు ఇచ్చారు. మలికిపురం అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో జేఏసి నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన ఆర్టికల్ 14,15 ప్రకారంగా సమానత్వం లేకుండా చేసి, ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 లో తీసుకువచ్చిన రాష్ట్రపతి ఆర్డినెన్స్ ను రద్దు చేయాలన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, క్రైస్తవుల పైన, క్రైస్తవ మందిరాల పైనా జరుగుతున్న దాడులకు నిరసనగా ఈ నెల 18 సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు శాంతి ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు ఏ.ఎఫ్.డి.టి కళాశాల ప్రాంగణంలో వేలాదిమందితో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. సఖినేటిపల్లి, మలికిపురం, రాజోలు, మామిడికుదురు, పి.గన్నవరం మండలాల నుంచి క్రైస్తవ సంఘాలు, సంఘ కాపరులు, దళిత సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు, క్రైస్తవ అభిమానులు మహిళలు వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దేవ ప్రవీణ్, జి.షారోన్, బి. నోబుల్ ప్రవీణ్, ఇంజెటి రవి, ఎన్ శాంతరాజు, తాడి సుధా కిషోర్, నల్లి కిషోర్, పి.ప్రసాద్, సి.హెచ్. ఆంధ్రు సురేష్, డి సాల్మన్ రాజు, ఆర్ మోహన్, గుఱ్ఱం రాజు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఇళ్లే నిర్మాణాలు

- లింగపాలెం మండలంలో 540 లబ్ధిదారులకు 87 ఇల్లు పూర్తి

- మౌలిక వసతులు లేక ముందుకు రాని లబ్ధిదారులు

చింతలపూడి (మనసులో మాట) మే 16 : ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చకుండానే వైసిపి ప్రభుత్వం దిగిపోయింది. లింగపాలెం మండలంలో 20 శాతం ఇల్లు నిర్మాణం పూర్తి చేయలేకపోయింది. లింగపాలెం మండలంలో 24 లేఔట్లలో 540 మందికి ఇల్లు మంజూరు కాగా, 187 మందికి ఇల్లు పూర్తయ్యాయి. చెరువులు స్మశానాలు ఊరికి దూరంగా ఉన్న ప్రాంతాలలో మరియు పంట భూముల్లో లేఔట్లు వేయడంతో పాటు ఇల్లు నిర్మించేందుకు అప్పటి ప్రభుత్వం అరకొరగా ఇచ్చిన నగదు సరిపోక ఇళ్ల కొంతమంది ఇంటి పనులు ప్రారంభించిన ఊరికి దూరంగా ఉండటంతో కనీస సౌకర్యాలు లేక ఆయనలో ఉండలేమంటూ పనులను మధ్యలో నిలిపివేశారు.

కాసరాని కనీస సౌకర్యాలు....

జగనన్న కాలనీలలో విద్యుత్ సౌకర్యం నిర్మాణం భారమై లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోలేకపోయారు. ఇల్లు నిర్మించుకోకపోతే ఇళ్లకు వచ్చిన పట్టాలను రద్దు చేస్తామని అధికారులు ఒత్తిడి చేయడంతో కొంతమంది లబ్ధిదారులు పునాదులు వేసి పిల్లర్లు పోసి వదిలేశారు. మరి మంచినీటి సౌకర్యం కల్పించారు. రహదారుల నిర్మాణం మరుగుదొడ్లు నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణం చేపట్టలేదు. తాత్కాలికంగా వేసిన రహదారులు చిన్నపాటి వర్షాలకు కొట్టుకుపోయాయి. కొన్నిచోట్ల విద్యుత్ లైట్లు వెలగడం లేదు. రాత్రి సమయాల్లో బయటికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు వాపోతున్నారు. ఓటమి ప్రభుత్వంలోనైనా పాలకులు అధికారులు శ్రద్ధ చూపి ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇళ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

నల్లమిల్లి..నీకు కాంగ్రెస్‌ను విమర్శించే స్థాయి లేదు

- అసలు ఇంతకీ ఏ పార్టీలో ఉన్నట్లు.. అది చెప్పు

- బీజేపీలో ఉండి చంద్రబాబును పొగడటమే కదా..మీ పని

- అద్దె గర్భంలో పెరిగి..ఇప్పుడు నల్లమిల్లి తల్లిదండ్రుల వద్దకు వెళ్ళారు

- పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వర రెడ్డి ఆగ్రహం

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: కాంగ్రెస్ అగ్ర నేతలను అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి విమర్శించడాన్ని రాజమహేంద్రవరం పార్లమెంటు కోఆర్డినేటర్ డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే నల్లమిల్లికి కాంగ్రెస్ ను విమర్శించే స్థాయి లేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ మోసాలను దేశ ప్రజలు ఇప్పటికైనా గ్రహించాలని, ఆయన దేశాన్ని సర్వనాశనం చేసి ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని టీకే విశ్వేశ్వరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి ప్రతీ కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారని ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఎవరి ఖాతాలోనూ జమచేయలేదన్నారు. దాని గురించి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఎవరూ ఆయనను అడగరా అని ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కాలనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మోదీని విమర్శించారని అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాజీ మంత్రి పేర్ని నాని, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి ఖార్జున ఖర్గేపై నోరు పారేసుకోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. అసలు

నల్లమిల్లి ఏ పార్టీలో ఉన్నారో ఆయనకైనా తెలుసా అని వ్యాఖ్యానించారు. బీజేపీలో ఉండి ఎంత సేపూ చంద్రబాబును పొడుగుతూ ఉండటమే ఆయన పని అన్నారు. అద్దె గర్భంలో పెరిగి ఇప్పుడు నల్లమిల్లి తల్లిదండ్రుల వద్దకు వెళ్లారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు, బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ఇలా చాలా మంది కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవించి వెళ్లిపోయిన వారేనన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. అలాంటి వారంతా తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన వారి కిందకు వస్తారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేస్తున్నారని ఆరోపించారు. మోదీ 12 మంది రుణాలు తీసుకుని పారిపోతే వారికి రూ.34 లక్షల కోట్లు రుణమాఫీ చేశారని ఆరోపించారు. వారిలో ఎక్కువ మంది గుజరాత్ కు చెందిన మోదీలే ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీని దేశంలో అధికారంలోకి తీసుకుని రావాలని, రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం దారుణమని మండిపడ్డారు. కావల్సినన్నీ నిల్వలు ఉన్నాయని చెబుతూనే ధరలు పెంచి ప్రజలని బాధపెట్టడం ఎంత వరకు సమంజసమని నిలదీశారు. ప్రజలు త్యాగాలు చేయాలని చెబుతూ ఆయన మాత్రం విమానాల్లో విలాసాలు చేస్తున్నారని మోదీపై ధ్వజమెత్తారు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌ను ఒక్కసారే వెయ్యి రూపాయలు పెంచారని, మళ్లీ వంట గ్యాస్‌తో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుకుంటూ పోవడం ఖాయమన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ప్రజలపై భారం పడకుండా పాలన సాగించే వారే నిజమైన పాలకులుగా ఉంటారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు సింధియారాణి, డాక్టర్ రాజశేఖర్, మేడవరపు భద్రం దొర, బర్రే సుబ్రహ్మణ్యం, చిన్నం మురళీకృష్ణ, కిశోర్, మురళీకృష్ణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో కోటనందూరులో

జల్లెడ పట్టిన పోలీసులు

ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలు సీజ్

కోటనందూరు (మనసులో మాట) మే 16.. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ముందస్తు ఆదేశాల మేరకు, పెద్దాపురం డిఎస్పీ ఏ.బి.జి. తిలక్ పర్యవేక్షణలో, తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజాము నుండి కోటనందూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటనందూరు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో కోటనందూరు ఎస్సై టి. రామకృష్ణ, తుని టౌన్ మరియు తుని రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని గ్రామమంతటా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకోవడం జరిగినది. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టుట, అక్రమ చొరబాటుదారుల గుర్తింపు, గంజాయి, నాటుసారా మొదలగు మత్తు పదార్థాల అక్రమ నిల్వల గుర్తింపు కొరకు ఈ కాసో నిర్వహించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేర నియంత్రణ దృష్ట్యా భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగించబడతాయని తుని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. చెన్నకేశవరావు తెలిపారు

శరవేగంగా పరదేశమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు

తాళ్లరేవు (మనసులో మాట) మే 16: మండల పరిధిలోని ఇంజరం గ్రామ దేవత పరదేశమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణం శరవేగంగా జరుగుతుంది. ఆలయం శిథిలస్థితికి చేరుకోవడంతో ఇటీవల పునర్నిర్మాణం చేపట్టారు. దాతల సహకారంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మిస్తున్నారు. ఈ పనుల్లో భాగంగా ఆలయ ఫౌండేషన్ పనులు చేస్తున్నారు. త్వరితగతిన ఆలయాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఆలయ నిర్మాణానికి సహకరించే దాతలు 9440342147 నంబరులో సంప్రదించాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి

- గాడిమొగలో డెంగ్యూ డే దినోత్సవ ర్యాలీ

తాళ్లరేవు (మనసులో మాట) మే 16: నిల్వ నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉండడంతో నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. శనివారం జాతీయ డెంగ్యూ డే సందర్భంగా గాడిమొగ పీహెచ్సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు వైద్యులు శ్యామల, రత్నకుమార్ డెంగ్యూ వ్యాధి ప్రబలేందుకు గల కారణాలు, వాటి నివారణా చర్యలను వివరించారు. ముఖ్యంగా తాగేసి పడవేసిన కొబ్బరి బొండాలు, టైర్లు, ఇతర వస్తువులలో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, దోమతెరలు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ రంజన్, ఏఎన్ఎం తనుకులమ్మ, రమణ, హెల్త్ అసిస్టెంట్స్ మోహన్, గోవిందు, ఆంజనేయులు, ఆదినారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించే బాధ్యత మనందరిపై ఉంది

- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏలూరు జిల్లాగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం

- జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

నూజివీడు (మనసులో మాట) మే 16: నూజివీడు నియోజకవర్గం పరిధిలోని ముసునూరు మండలం వలసపల్లి గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర –స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లాంఛనంగా ప్రారంభించారు. డంపింగు యార్డు, శ్రీ వరలక్ష్మి జనరల్ స్టోర్స్, ఇంటింటికి వెళ్ళి క్లాప్ మిత్రాలు రోజు వస్తున్నారా అని ఆరా తీశారు. డ్రైనేజీని పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలను జారీ చేశారు. స్వచ్ఛ రథాన్ని పరిశీలించి, రోజుకు ఎన్ని ఇల్లు కవర్ చేస్తున్నారని, దానిలో ఉన్న నిత్యవసర సరుకులను పరిశీలించారు. క్లాప్ మిత్రాలను సన్మానించి, వారితో కలసి టీత్రాగుతూ కుటుంబ సభ్యులు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. రచ్చబండ దగ్గర కూర్చుని ప్రజలతో మమేకమై గ్రామజీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని, ప్రజలకు గన్ని సంచులను పంపిణీ చేసి, అందరిచేత జిల్లా కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా "ప్లాస్టిక్ రహిత రాష్ట్రం" అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. ప్లాస్టిక్ రహిత లక్ష్యంగా ప్రజలు భాగస్వామ్యంతో సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, ప్లాస్టిక్ రహిత జిల్లాగా రూపొందించేలా ప్రతి ఒక్కరూ ఆలోచనలు చేసి ముందుకు అడుగులు వెయ్యాలని అన్నారు. ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు ప్రత్యామ్నాయంగా గన్ని, క్లాత్ సంచులు వాడుకోవాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ స్థాయిలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వెయ్యాలని, తడి–పొడి చెత్తను వేరువేరుగా సేకరించడం చెయ్యాలని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్వహణను పక్కాగా చేపట్టాలని, ప్రతి ఒక్కరిలో మంచి ఆలోచనతో మార్పు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్వయం సహాయక సంఘాలు, యువత, వ్యాపారవేత్తలు, గ్రీన్ అంబాసిడర్లు భాగస్వామ్యులై పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. జూన్/అక్టోబర్ 2026 నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మార్చడమే ప్రధాన ఉద్దేశంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. ప్రజలలో పర్యావరణం పట్ల అవగాహన పెంచి, పరిశుభ్రతను ఒక జీవన విధానంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వ్యర్థాలు నుండి సంపద సృష్టించడం, ఈ–వ్యర్థాలు సేకరణ, సురక్షిత మైన రీసైక్లింగు పద్ధతులుపై అవగాహన కల్పించడం చెయ్యాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, చెట్లు సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు వాడకాన్ని తగ్గించడం, నీటి సంరక్షణపై దృష్టి సారించడం దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, విద్యార్థులు, యువత, స్వచ్ఛందసంస్థలు భాగస్వామ్యం అయ్యి పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమాలు, ప్రజలకు అవగాహన పెంచుకుని ముందుకు వచ్చి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దు కోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, జిల్లా పంచాయతీశాఖ అధికారి కె.అనురాధ, డివిజనల్ పంచాయతీ అధికారి యం.పి.యన్. సుందరి, తహశీల్దారు డి.ప్రశాంతి, ఇంచార్జి యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖలు అధికారులు, గ్రామ సచివాలయం ఉద్యోగులు, గ్రామ పెద్దలు, ప్రజలు, క్లాప్ మిత్రాలు, తదితరులు పాల్గొన్నారు.

లారి ప్రమాదంలో మృతి చెందిన వారికి

50 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలి...

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా

కాకినాడ (మనసులో మాట) మే 16 కాకినాడ రూరల్ మండలం లోని చీడిగ సమీపంలో శనివారం తెల్లవారు జామున ఉపాధి పనికి వెళ్లి రోడ్డు ప్రక్క మస్తరు వేసుకుంటున్న ఉపాధి కూలీలపై దూసుకు పోయిన టిప్పర్ సంఘటన లో అక్కడిక్కడ నలుగురు మరణించిన వారికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ సంఘం శనివారం సాయంత్రం ధర్నా చేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దడాల సుబ్బారావు మాట్లాడుతూ హాస్పిటల్లో మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నరన్నారు. ఉపాధి కూలీలకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ సంఘటనలో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల రూపాయల నష్టపరహారం చెల్లించాలని, హాస్పిటల్ లో ఉన్న వాళ్ళకి 25 లక్షల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. చనిపోయిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని శనివారం కాకినాడ జిజిహెచ్ మార్చురీ వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దడాల సుబ్బారావు, కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కేఎస్ శ్రీనివాస్, సిఐటియు కాకినాడ రూరల్ మండల నాయకులు సిహెచ్. అజయ్ కుమార్, టి.రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దడాల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పేస్ యాప్ సిస్టం వల్ల నేడు ఉపాధి కూలీలు వంతెన పైకి వెళ్లారని, ఆ సమయంలో వేగంగా వచ్చిన లారీ ఉపాధి కూలీల మీదకు దూసుకుపోయి స్పాట్లోనే నలుగురు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని వీళ్లంతా రెక్కాడితే గాని డొక్కాడని పేదలని, వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రతి కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు ఎవరూ స్పందించక పోవడంతో వారు మార్చురీ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే రూరల్ తెలుగుదేశం, జనసేన నాయకులు హాజరై వారికి న్యాయం చేస్తామని వారికి వచ్చే ఇన్సూరెన్స్ డబ్బులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక రూపాయి కూడా వారికి ప్రకటించలేదు. దీంతో చనిపోయిన కుటుంబీకులు అగ్రహంతో జనసేన నాయకులను నిలదీశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి ధర్నా చేశారు. వారి వ్యవహార శైలిని తప్పు పట్టి పోలీసులు దురుసుగా ప్రవర్తించి కూలీలను బెదిరించి చనిపోయిన వారి మృతదేహాలను తరలించడం జరిగింది . దీనిపై వ్యవసాయ కార్మిక కార్మిక సంఘం, సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీలు పేస్ యాప్ రద్దు చేయాలని, కూలీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: బీజేపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం స్థానిక రాజమండ్రి రూరల్ మండలం తొర్రేడు గ్రామం జీఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. రెండు రోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో తొలి రోజు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, సంఘటన మంత్రి మధుకర్, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని కార్యకర్తలకు ప్రశిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ బాధ్యతలలో ఉన్న రాష్ట్ర నాయకులు, సెల్స్ కన్వీనర్లు, డిపార్ట్‌మెంట్ ఇన్చార్జులు పెద్ద ఎత్తున క్రమశిక్షణతో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధి శ్రామికుల మృతి బాధాకరం

- బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ (మనసులో మాట) మే 16.. కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు వద్ద బైపాస్ రోడ్ లో శనివారం ఉదయం టిప్పర్ లారీ ఢీ కొట్టిన ఘటనలో నలుగురు మహిళ ఉపాధి శ్రామికులు మృతి చెందడం బాధాకరమని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నానని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లిన నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలు లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో మృత్యువాత పడడం విచారకరమన్నారు, ఇదే ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న మరో ఇద్దరు ఉపాధి శ్రామికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించడం జరిగిందన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వపరంగా అన్ని విధాల ఆదు కుంటామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

వైద్యంలో కాకినాడ జిల్లా సరికొత్త రికార్డు

- గత రెండేళ్లలోనే 455 కోట్లతో 2.46 లక్షల మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు...

- విద్యా రంగానికి పెద్దపీట 34 పీఎం శ్రీ స్కూల్స్ పనులు జూలై లోగా పూర్తి...

- డీఎస్సీ ద్వారా 692 టీచర్ల కొరత భర్తీ...

- మౌలిక వసతుల వేగవంతం 1,600 కోట్ల జల్ జీవన్ మిషన్ పనులు...

- పిఠాపురం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి...

- రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమ అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్

కాకినాడ (మనసులో మాట) మే 16 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పమైన వికసిత భారత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమైన స్వర్ణాంధ్ర సాకారం చేయడంలో అత్యున్నత మానవ వనరుల పాత్ర కీలకమని రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. అది నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం ద్వారానే సాధ్యమవు తుందని ఆయన తెలిపారు.

శనివారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో ఇరవై సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ లతో కలిసి వైద్య, ఆరోగ్యం, విద్యా శాఖల పథకాలు , వి బి జి రాం జి, అమృత్ 1.0, అమృత్ 2.0, జల్ జీవన్ మిషన్, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలు ప్రగతిపై ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మ శ్రీ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పథకాల స్ఫూర్తిని పూర్తిస్థాయిలో అర్థం చేసుకుని అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రధానమని,

స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమం అమలు కావాలని ఇరవై సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ అధికారులకు దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంకల్పమైన వికసిత భారత్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమైన స్వర్ణాంధ్ర ను సాకారం చేయడంలో అత్యున్నత మానవ వనరుల పాత్ర కీలకమని, అది నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత ఏడాదితో పోలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరును క్షుణ్ణంగా పరిశీలించామని, అమృత్-1 పథకంలో ఉన్న లోపాలను అధిగమించి అమృత్-2 పనులను వేగవంతం చేయాలని, అధికారుల్లో ఎలాంటి నిర్లిప్తత ఉండకూడదని గట్టిగా ఆదేశించారు. వైద్య రంగంలో జిల్లా సాధించిన ప్రగతిని, గణాంకాలను ఛైర్మన్ లంకా దినకర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.జిల్లాలో 2026 గత 16 ఏళ్లలో (2007 నుండి 2024 వరకు) ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ. 1,730 కోట్లతో 5,40,100 మందికి సేవలు అందితే, గత రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో రూ. 455 కోట్ల పైచిలుక వ్యయంతో 2,46,631 మందికి లబ్ధి చేకూరిందని వివరించారు.

జిల్లాలో 100 శాతం కాన్పులు ఆసుపత్రుల్లోనే జరిగాయని, శిశు మరణాల రేటు (ఐ ఎం ఆర్) రాష్ట్ర సగటు 18 కంటే తక్కువగా (8.3) నమోదు కావడం విశేషమన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్, జననీ సురక్షణ యోజన, ప్రధానమంత్రి మాతృవందన యోజన వంటి పథకాల ద్వారా వేలాది మంది గర్భిణీలకు, బాలింతలకు ఆర్థిక, వైద్య సహాయం అందించామని తెలిపారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం కింద 1.58 లక్షల మంది పిల్లలకు స్క్రీనింగ్ పూర్తి చేసి, లోపాలున్న వారికి జీజీహెచ్‌లో ఉచిత చికిత్స అందించా మన్నారు. 104, 108 మరియు తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల సేవలు సమర్థవంతంగా అందుతున్నాయని చెబుతూనే, పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు (ఐ స్క్రీనింగ్) నిర్వహించే విషయం లో విద్యా, వైద్య శాఖల మధ్య సమన్వయ లోపాన్ని తక్షణమే సరిదిద్దాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యా రంగంలో మానవ వనరుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, జిల్లాలోని 2,87,116 మంది విద్యార్థుల కోసం తల్లికి వందనం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద 1.19 లక్షల మందికి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో అక్రమాలకు పాల్పడే ఏజెన్సీలపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న 692 మంది ఉపాధ్యాయుల కొరతను రాబోయే డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని, సమగ్ర శిక్షా అభియాన్ కింద విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. జిల్లాలోని 34 పీఎం శ్రీ పాఠశాలల ఆధునీకరణ కోసం రూ. 10.44 కోట్లు మంజూరు కాగా, ఇప్పటికే రూ. 6.76 కోట్లు ఖర్చు చేశామని, మిగిలిన పనులను జూలై నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు.

రాష్ట్రం లో ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని (స్పిరిచువల్ టూరిజం) అభివృద్ధి చేయాలన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్ష మేరకు, పిఠాపురం పరిసరాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ విషయంలో పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అధికారులు, దేవాలయ ఈఓ, రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్ష జరిపి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పిస్తామన్నారు. అలాగే, జల్ జీవన్ మిషన్ కింద ధవళేశ్వరం వద్ద ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకు స్థాపన చేసిన రూ. 1,600 కోట్ల పైపులైన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ డా. టి. తిప్పేనాయక్, ముఖ్య ప్రణాళికాధికారి పి. త్రినాథ్, డియంహెచ్ఓ డా. జె. నరసింహనాయక్, డిఈఓ పి. రమేష్, ట్రాన్స్కో ఎస్ఈ ప్రసాద్, కాకినాడ కమీషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యత

- జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

అమలాపురం(మనసులోమాట) మే16: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయం నందు శనివారం జిల్లా ఎస్పీ రాహుల్ మీనాప్రత్యేకంగా 'ప్రా-ఖుఎజుఖుతీ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వ్యక్తిగత , వృత్తిపరమైన సమస్యలను మద్యాహ్నం ఆ గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ ద్వారా ఎస్పి కి విన్నవించుకున్నారు. సిబ్బంది తమ బదిలీలు, సెలవులు, ఆరోగ్య సమస్యలు మరియు ఇతర సర్వీసు పరమైన ఇబ్బందులను ఫోన్ ద్వారా ఎస్పీ విన్నవించుకున్నారు. దీనిపై ఎస్పీ రాహుల్ మీనా సానుకూల స్పందిస్తూ ప్రతి ఒక్కరి సమస్యను ఆయన విని వాటిని పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేలా, సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట

వేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ అధికారులకు సిబ్బందికి భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమం, భద్రత మా మొదటి ప్రాధాన్యతని సిబ్బంది మానసిక ప్రశాంతతతో ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని అందుకే వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పి. మల్లవరం పంచాయతీ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

తాళ్లరేవు (మనసులో మాట) మే 16: మండల పరిధిలో పి. మల్లవరం పంచాయతీ లో కార్యదర్శి సూరంపూడి వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంద, గ్రామస్తులు, పారిశుధ్య సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), ముమ్మిడివరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెచ్చెట్టి శ్రీ లక్ష్మి, శ్రీనివాసరావు, సచివాలయం కార్యదర్శి కర్రి రాజు, పితాని వీరబాబు, వీఆర్వో శ్రీను, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సినీ నటుడు నామన దుర్గారావు కన్నుమూత

అమలాపురం(మనసులో మాట) మే16: అమలాపురం రూరల్ మండలం పేరూరుకు చెందిన ప్రముఖ సినీ నటుడు, టీడీపీ నేత నామన దుర్గారావు(48) శుక్రవారం రాత్రి మృతిచెందారు. దీంతో పేరూరు గ్రామస్థులు తీవ్ర ధ్రిగ్భాంధి చెందారు. వై.జంక్షన్‌లో వద్ద ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. వై.జంక్షన్ లో సెల్ ఫోన్ షాపు నిర్వహిస్తున్న ఆయన షాప్ ఎదురుగా గల ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మరణించడం మిక్కిలి బాధాకరమని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేసారు. అందరితో ఆప్యాయంగా మెలుగుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచిన దుర్గారావు మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.చిన్ననాటి నుంచే కళలపై ఆసక్తి పెంచుకున్న దుర్గారావు మిమిక్రీ ఆర్టిస్ట్‌గా పలు వేదికలపై తన ప్రతిభను చాటుకున్నారు. అనంతరం సినీరంగంలో అడుగుపెట్టి 'పుష్ప' వంటి సూపర్ హిట్ చిత్రాలతో పాటు ' వేరీజ్ ద వెంకటలక్ష్మి', 'పిట్ట కథ' లాంటి పలు చిత్రాల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆయన ఆకస్మిక మరణంపై పట్టణానికి చెందిన సినీ ప్రముఖులు, వ్యాపార వేత్తలు, అభిమానులు సంతాపం వ్యక్తం చేశారు.

సచివాలయాలకు యూపిఎస్ లు అందజేత

తాళ్ళరేవు (మనసులో మాట) మే 16: స్వర్ణ గ్రామ – వార్డు డిపార్ట్మెంట్ ద్వారా మండలములోని 19 సచివాలయములకు కంప్యూటర్స్ కు సంబంధించిన యూ పి ఎస్ లను అందజేశారు. ఒక్కంటికీ 12500/– చొప్పున మొత్తం 2,37,500/–విలువ గల యూ పి ఎస్ లను మండల అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణచే పంపిణీ చేసారు. డిప్యూటీ ఎంపీడీవోలు, విజెవి రమణ, సి హెచ్ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ, యంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోనసీమ జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం

– జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

అమలాపురం(మనసులోమాట) మే 16: పచ్చదనానికి నిలయమైన డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ కోనసీమ జిల్లాను సంపూర్ణ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేం దుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల ని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చా రు. శనివా రం స్థానిక రైతు బజార్ వద్ద స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమా న్ని స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ వార్డు మెంబర్లు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గత 16 నెలలుగా ప్రతీ నెలా మూడో శనివారం ప్రభుత్వం స్వర్ణాంధ్ర– స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోం దన్నారు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్య క్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పర్యావరణానికి తీవ్ర ముప్పుగా పరిణ మించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్' ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేసి, భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని కోనసీమను అందిద్దామని కోరారు. కోనసీమ జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్ద డమే మనలక్ష్యం కావాలన్నారు. ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, స్పూన్లు, స్ట్రాలు, క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ జెండాలు ఫ్లెక్సీల వాడకంపై జిల్లా వ్యాప్తంగా పూర్తి నిషేధం విధించడమై నదన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల స్థానంలో పర్యా వరణానికి హితమైన జనపనార జూట్ బ్యాగులు, గుడ్డ సంచులు, కాగితపు సంచులను వినియోగించాలన్నారు. జీవ వైవిధ్యం మన సంపద కావాలని. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల నుంచే మార్పును ప్రారంభించాలన్నారు. దుకాణాలకు వెళ్లే టప్పుడు తప్పనిసరిగా గుడ్డ సంచిని తీసుకెళ్లడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. అందరి సహకారంతో డా. బి.ఆర్. అంబేద్కర్ కోన సీమ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ ప్లాస్టిక్ రహిత జిల్లాగా నిలుపుకుందామన్నారు. ఎమ్మెల్యే ఆనంద రావు మాట్లాడుతూ ప్రకృతి రమణీ యతకు, పచ్చదనానికి నిలయమైన మన కోనసీ మ జిల్లాను సంపూ ర్ణ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలు పునిచ్చారు. గత 30 సంవ త్సరాల క్రితమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్లీన్ అండ్ గ్రీన్ పేరిట పరిసరాల పరిశు భ్రత పచ్చదనం పెంపుదలకు నాంది పలికారని ప్రస్తుతం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పేరిట పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశారన్నారు పర్యావర ణానికి తీవ్ర ముప్పుగా పరిణ మించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్' ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేసి, భావి తరాలకు స్వచ్ఛమైన,పచ్చని కోనసీ మను అందిద్దామన్నారు.

ఈ సందర్భంగా పురపాలక యంత్రాంగం ప్రత్యేక కార్యా చరణతో ముందుకు సాగు తోందని, ప్లాస్టిక్ రహిత జిల్లాగా కోనసీ మను తీర్చిదిద్దే దుకు ప్రజలు, వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థలు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జ్యూట్ బ్యాగులు గుడ్డ సంచులు వారి చేతుల మీదుగా పం పిణీ చేశారు పురపాలక సంఘ కమిషనర్ ప్లాస్టిక్ వల్ల భూగర్భ జలాలు కలుషితమవ్వ డమే కాకుండా, పశుపక్ష్యా దుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందన్నారు. దీనిపై పాఠశాలలు, కళశాలలు, గ్రామీణ ప్రాంతా ల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల నుంచే మార్పును ప్రారం భించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, నాయకులు రాజా బీ వెంకటరమణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

కాజులూరు (మనసులో మాట) మే 16.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం కాజులూరు మండల కేంద్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ర్యాలీ కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్ కూడలి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ క్లాత్ బ్యాగులు, పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు.

కాజులూరు మెయిన్ రోడ్ కూడలిలో మానవహారం నిర్వహించి ప్లాస్టిక్ నిర్మూలనపై నినాదాలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలనా అధికారి ఆర్. పద్మలత, మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నాగరాజు , శారద మైధిలి ,ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది వెంకటలక్ష్మి, రాజేష్ పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి , వెలుగు సిబ్బంది, కాజులూరు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత పర్యావరణంతోనే డెంగ్యూ నివారణ – డాక్టర్ బి జయరామ్

పిఠాపురం, (మనసులో మాట)మే 16: ప్లాస్టిక్ రహిత పర్యావరణం, పరిసరాల పరిశుభ్రత ద్వారానే డెంగ్యూ నివారణ సాధ్యమని పిఠాపురం యుపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి జయరామ్ స్పష్టం చేశారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా సిబ్బందితో కలిసి ఆయన ఒక వినూత్న 'మెడికల్ ప్రిస్క్రిప్షన్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేసి, జ్యూట్ సంచులు, స్టీల్ బాటిళ్లు వాడాలని కోరారు. ఖాళీ ప్రదేశాల్లో చేరే వర్షపు నీటిలోనే డెంగ్యూ దోమలు పెరుగుతాయని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మంగాయమ్మారావుపేట పీహెచ్‌సీలో స్థానిక మంగాయమ్మారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా జాతీయ డెంగ్యూ దినోత్సవం ఘనంగా జరిగింది. వైద్యాధికారి యాళ్ల వినయ్ కుమార్ నేతృత్వంలో ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎంలు కలిసి ప్రజలకు డెంగ్యూ నివారణా చర్యలపై అవగాహన కల్పించి, ప్లకార్డులతో వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు

పిఠాపురం (మనసులో మాట)మే 16: తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఉప్పాడ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు ప్రతిరోజు నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 28 నుండి మే 16 వరకు విద్యార్థులకు క్రాఫ్ట్, తెలుగు భాషపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్ వై రత్నకుమారి క్రాఫ్ట్ వర్క్‌పై, జి దుర్గా భవాని తెలుగు పాఠాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మే 17 నుండి విద్యార్థులకు చిత్రలేఖనం నేర్పించడానికి చందు, గణితం క్లాసుల కోసం కె శ్రీనివాస్ హాజరవుతారని గ్రంథాలయ అధికారి తుమ్మలపల్లి జయకృష్ణ తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు జూన్ 6 వరకు నిర్వహించబడతాయని, ఉప్పాడ గ్రామంలోని విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జయకృష్ణ కోరారు

ఆదివాసి సాంస్కృతిక రేలా ఉత్సవాలను జయప్రదం చేయండి

ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం

రంపచోడవరం (మనసులో మాట) మే 16.. ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి రేలా ఉత్స వాలను జయప్రదం చేయాలని రంపచోడవరం, దేవీపట్నం మండలాలలో ఆదివాసి గిరిజన గ్రామాలలో విస్తృత ప్రచారం చేసి పిలుపు నివ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మట్ల వాణిశ్రీ, కంభం శాంతిరాజు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్క ఆదివాసి గిరిజనులదే బాధ్యత అని అన్నారు. ఏజెన్సీలో అమాయక గిరిజనలు దళారులు చేత దోపిడికి గురైయ్యారని ఇప్పటికైనా మేల్కొని గిరిజనలంతా ఐక్యమై గిరిజన చట్టాలు, హక్కుల కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. ఇప్పటికే గిరిజన సాంస్కృతి అంతరించి పోతున్న కలలను, గిరిజన ఆచారాలు, సాంప్రదాయాలు కాపాడాలని అన్నారు. అందుకే ఈ ఆదివాసి రేలా ఉత్సవాలు ద్వారా ఆదివాసి సమాజం ఒక తాటి పైకి కలిసికట్టుగా రావాలని గిరిజనులకు పిలుపు నిస్తున్నామన్నారు. ఆదివాసి సాంస్కృతిక సాంప్రదాయాలకు పుట్టినిల్లు అయినా రంపచోడవరం ప్రాంతం ఈ ఏజెన్సీ పాలక ప్రభుత్వాల వల్ల గిరిజన బతుకులు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున ఆదివాసి రేలా ఉత్సవాలు మే 24,25,26 తేది ల్లో మూడు రోజులపాటు జరిగే ఆదివాసి కనుల పండగను అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

విద్యుత్ ద్విచక్ర వాహనంపై వచ్చిన మంత్రి పార్థసారథి

నూజివీడు (మనసులో మాట) మే 16: అధికారికంగా ఏర్పాటుచేసిన కాన్వాయ్ (వాహన శ్రేణి) ని కాదని విద్యుత్తు ద్విచక్ర వాహనంపై వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అందర్నీ ఆశ్చర్య చెకతులను చేశారు. నూజివీడు పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా ఈ విలక్షణమైన సన్నివేశం చోటుచేసుకుంది. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పల్లె నాగరాజు కు చెందిన విద్యుత్ ద్విచక్ర వాహనంపై నాగరాజు తో కలిసి కార్యక్రమానికి మంత్రి పార్థసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల పిలుపుమేరకు ఖర్చులను అదుపు చేస్తూ పొదుపు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇతరులకు చెప్పే ముందు తాను ఆచరించి చూపాలనే లక్ష్యంతో విద్యుత్ ద్విచక్ర వాహనంపై కార్యక్రమానికి హాజరైనట్లు వివరించారు. ప్రపంచ దేశాలలో యుద్ధ వాతావరణ

నేపథ్యంలో చమురుపై ఇతర దేశాలపై ఆధారపడే విధానానికి స్వస్తి పలకాలని కృతనిచ్చేయంతో ముందడుగు వేస్తున్నట్లు చెప్పారు. అన్ని వనరుల వినియోగంలో స్వయం ప్రతిపత్తితో మన దేశం ప్రపంచ దేశాలలో అగ్రగామిక నిలవాలని లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే ఖర్చులను అదుపు చేయడం, పొదుపు చేసే ప్రక్రియకు తానే శ్రీకారం చుట్టి, నూజివీడు నియోజకవర్గం ప్రజలకు వివరించే ప్రక్రియ చేపట్టామన్నారు. ప్రతి ఒక్కరూ వనరులను పొదుపుగా వినియోగిస్తూ, ముందు తరాలకు పుష్కలమైన వనరులను అందించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నాయకులు, అధికారులు, అన్ని వర్గాల ప్రజలు సైతం పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగాన్ని క్రమబద్ధీకరించాలన్నారు. సాధ్యమైనంతవరకు పెట్రోల్, డీజిల్ వాహనాలను వినియోగించటం నిలిపివేయాలన్నారు. విద్యుత్ వాహనాలను, పరికరాలను వినియోగించుకోవాలన్నారు. ఎవరికి వారే విద్యుత్తును ఉత్పత్తి చేసే విధంగా సోలార్ ప్యానల్స్ అమర్చడం ద్వారా ఆదాయాన్ని కూడా పొందే అవకాశం ఉన్నదని వివరించారు. ఈ విధానంలో ముందడుగు వేయడం ద్వారా భారతీయులందరూ ఆర్థికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉన్నదని తెలియజేశారు.

పిఠాపురం కావాలి ప్లాస్టిక్ రహితం..

– పాడా పీడీ ఎన్.వి. శివరాం ప్రసాద్

పిఠాపురం, (మనసులో మాట)మే 16: స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కూరగాయల మార్కెట్ నందు ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాడా డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ, రాబోయే తరాలకు కాలుష్యం లేని వాతావరణాన్ని అందించడం మన బాధ్యతని పేర్కొన్నారు. వ్యాపారస్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించి, వినియోగదారులను గుడ్డ సంచులు ఉపయోగించేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛ పిఠాపురం సాధ్యమవుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు మాట్లాడుతూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని వ్యాపార సంస్థలు పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి, జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం భూమి, నీరు, గాలిని కాలుష్యానికి గురిచేస్తోందని, కాలువలు మూసుకుపోవడానికి కారణమవుతోందని అధికారులు వివరించారు.ఈ అవగాహన ర్యాలీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. ప్రభాకర అప్పారావు, శానిటరీ సెక్రటరీలు , పారిశుధ్య కార్మికులు, వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలి

- సీనియర్ జడ్జ్ ఎం బాబు

పిఠాపురం, (మనసులో మాట) మే 16: సహృదయ మిత్రమండలి ఆధ్వర్యంలో సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో గత 15 రోజులుగా నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. నామా ఏసుదాసు అధ్యక్షతన జరిగిన ఈ సభకు పిఠాపురం కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ లు డాక్టర్ ఎం బాబు, డాక్టర్ కాదా వెంకటరమణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా జడ్జ్ ఎం బాబు మాట్లాడుతూ, విద్యార్థులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను భవిష్యత్తుకు సోపానాలుగా మార్చుకుని, క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలని పిలుపునిచ్చారు. 25 ఏళ్లుగా ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న మిత్రమండలిని అభినందించారు. డాక్టర్ కాదా వెంకటరమణ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం

ఈ ఏడాది పబ్లిక్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సీనియర్ సివిల్ జడ్జ్ శ్శాలువాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఇంటర్‌లో 985 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని గంటా డెల్మాను, పదో తరగతిలో మునిసిపల్ బాలికోన్నత పాఠశాల నుండి 589 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన ఈగల తులసి లక్ష్మి, 586 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన బి ఎస్ వి గీతిక, 585 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిన శ్రీ బాదం మాధవరావు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని పి. వర్షిణిలను ఘనంగా సత్కరించారు. శిక్షణ పొందిన 120 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పుస్తకాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి ప్రధాన కార్యదర్శి చిన్నారి సతీష్, కే. అప్పారావు, సూర్యనారాయణ, వసంత ప్రసాద్, పోతుల శ్రీనివాసు, కామరాజు, పి. వేణు, కొండేపూడి శంకరరావు, ఎం సుబ్రహ్మణ్యం, కుమార్, వివిఎస్ రెడ్డి, రామచంద్ర రావు, బావిశెట్టి లక్ష్మీనారాయణ, కొండలరావు, కేవీ సత్యనారాయణ, మేక మన్మధరావు, ఈగల త్రిమూర్తులు, జక్కా తాతారావు, గండేపల్లి సత్యనారాయణ, ప్రభు, నాగేశ్వరరావు, రవీంద్రబాబు, సాల్మన్ రాజు, ఆనంద్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భీమేశ్వర లైన్స్ క్లబ్ సేవలు బేస్

- ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట (మనసులో మాట) మే 16; సామర్లకోట భీమేశ్వర లైన్స్ క్లబ్ అధ్యక్షుడు అమలకంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం సామర్లకోట ఆర్టీసీ కాంప్లెక్స్ లో లైన్స్ క్లబ్ రెండు లక్షలతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ప్రారంభించారు. జిల్లాలోనే అతిపెద్ద రైల్వే జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణం లో ప్రతినిత్యం వేలాది మంది ప్రయాణికుల కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం అభినందనీయమని తుమ్మల బాబు అన్నారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంక దినకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్టీసీ అధికారులు కోరిన వెంటనే లైన్స్ క్లబ్ సభ్యులు రెడ్డి చేసిన కృషి ఫలితంగా ఆర్వో ప్లాంట్ ఏర్పాటు కావడం ఆనందదాయకమని ఆర్టీసీ అధికారులు మనోహర్, బాలకృష్ణ తెలిపారు. భీమేశ్వర లైన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావు ఈ ఏడాది150 సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు కార్యదర్శి రమేష్ తెలిపారు. అధ్యక్షుడు అమలకంటి శ్రీనివాసరావును ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ఘనంగా సత్కరించారు. మంచి సామాజిక సేవలకు లయన్స్ క్లబ్ భీమేశ్వర నిరంతరం కృషి చేస్తుందని లైన్స్ గవర్నర్ ఈదల ఈశ్వర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు షేపెని సురేష్, చిత్తలూరి రాజా, నేతలు కంటే బాబు, అడబాల కుమార్ స్వామి, యార్లగడ్డ రవిచంద్ర, నిడదవోలు వీర్రాజు, పడాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

పెట్రో ధరలపై సిపిఎం ఆందోళన

సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 16; పెట్రో ధరల పెంపుకు నిరసనగా సామర్లకోట రెవిన్యూ కార్యాలయం వద్ద సిపిఎం టౌన్ కన్వీనర్ బాలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నేతలు కార్యకర్తలు శనివారం ఆందోళన నిర్వహించారు. పెంచిన పెట్రోల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రో ధరలు పెంచడంతో చిరు వ్యాపారులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు శ్రీనివాస్ వివరించారు. మూడుసార్లు గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ పెట్రోల్ ధరలు పెంచడం దారుణం అన్నారు. తక్షణమే పెంచిన పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రాలు అందించారు. సిపిఎం నేతలు కరణం గోవిందరాజులు, బలం సత్తిబాబు, ఏడుకొండలు దారబావి కృష్ణ సింహాచలం చరణ్ తదితరులు పాల్గొన్నారు

జలధార జలహారతి పనులు గడువులోగా పూర్తి చేయాలి

- 100 రోజుల కార్యాచరణలో మిగిలిన 60 రోజులు అత్యంత కీలకం - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: జలధార – జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్లు నిరంతరం సమీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ సాయిప్రసాద్ ఆదేశించారు. శనివారం విజయవాడ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జలధార– జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న పనుల ప్రగతిపై జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులు, డ్వామా, ఇతర సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలమట్టాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న నీటి వనరులు, మైనర్ ఇరిగేషన్ చెరువుల పూడికతీత పనులను వేగవంతం చేయాలని సూచించారు. చెరువులకు నీరు చేరే ఫీడర్ చానళ్లలో అడ్డంకులను తొలగించడంతో పాటు సాగునీటి కాలువల తూములు, గేట్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రీఛార్జ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్

నిర్మాణాలను నీటి నిల్వలకు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం కింద చేపట్టే పనులన్నింటినీ నరేగా నిధులతో అమలు చేయాలని, జూన్ 30 నాటికి గరిష్ఠ స్థాయిలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జలధార– జలహారతి కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా నిర్వహించాలని సూచించారు. సాగునీటి సంఘాలు, రైతులు, స్థానిక ప్రజలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో తాగునీటి ఎద్దడిని నివారించడంతో పాటు వ్యవసాయ రంగానికి నీటి లభ్యత పెరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జలధార– జలహారతి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, క్షేత్ర స్థాయిలో చేపడుతున్న పనులపై ప్రజల్లో మరింత అవగాహన కల్పిస్తూ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఇప్పటికే 40 రోజుల సమయం పూర్తయ్యిందని, మిగిలిన 60 రోజులు అత్యంత కీలకమన్నారు. జిల్లాలో మొత్తం 1212 పనులను గుర్తించగా, ఇప్పటి వరకు 869 పనులకు మంజూరు లభించిందని, వాటిలో 543 పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. స్లూయిస్ పనులను ఇరిగేషన్ శాఖ ద్వారా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జీ శ్రీనివాస్, డ్వామా ఏపిడీ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూ గర్భ జలాల పెంపు కు ప్రత్యేక చర్యలు - కలెక్టర్

అమలాపురం(మనసులోమాట) మే 16, నీటి భద్రత పై సాగునీటి సంఘాల బాధ్యత వహించి భూగర్భ జలాల పెంపు కై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం అమరావతి నుండి జల వనరుల శాఖ ఉన్నత కార్యదర్శులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జలధార జల హారతి కార్యక్రమాలు పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట కాలువలలో గుర్రపు డెక్క పూడికతీత పనులు సమగ్రంగా నిర్వహిస్తూ చిట్ట చివరి ఆయ కట్టు వరకు సాగునీరు సజావుగా పంపిణీకి చర్యలు గైకొనాలన్నారు. అదేవిధంగా మురికి కాలువలలో పూడికతీత పనులు చేపట్టి వర్షాకాలంలో పంటలు ముంపుకు గురికాకుండా జలధార ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్ 21 నుండి జూలై 9 వరకు ప్రజల భాగస్వా మ్యం ప్రజా చైతన్యంతో వంద రోజులు కార్యాచరణను పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో 2,135 పనులు ప్రతిపాదించగా 2,068 పనులు మంజూరయ్యా యని 1268 పనులు పురోగతిలో ఉండి 61. 32% పనులు పూర్తయ్యా యన్నారు. జిల్లా వ్యాప్తంగా 45 గ్రామాలలో భూగర్భ జలాలు పెంపుకు రీఛార్జ్ కుంటలు ఏర్పాటు ద్వారా భూగర్భ జలాల పెంపుకు చర్యలు కొనసాగుతున్నాయన్నా రు. జల వనరులు పంచాయతీ

రాజ్, డ్వామా రెవెన్యూ శాఖలు సమన్వయంతో జూలై లోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసేందుకు వేగంగా చర్యలు కొనసాగుతున్నాయ

న్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార – జలహారతి 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక నీటి భద్రతను సాధించడానికి, వేసవి రాబోయే వర్షాకాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ పనులు జరుగు తున్నాయన్నారు. పడిపోతున్న భూగర్భ జలమట్టాలను గణనీ యంగా పెంచడమే ఈ కార్యక్రమం యొక్క ప్రాథ మిక లక్ష్యమన్నారు ప్రతి నీటి బొట్టు ను ఒడిసి పట్టి

భూగర్భ జలాలుగా మార్చాలి అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.వేసవిలో 6 మీటర్లు, వర్షాకాలం తర్వాత 3 మీటర్ల మేర భూగర్భ జలాలు స్థిరంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.పంట కాలు వలు, గొలుసుకట్టు చెరువుల పూడికతీత వ్యవసాయానికి చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందేలా చూసేందుకు కాలువలు చెరువుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది చిన్న నీటి వనరులు, గొలుసుకట్టు చెరువుల పూడికతీత పనులను వేగవంతం చేశారన్నారు. పూడికతీత ద్వారా తీసిన మట్టిని కాలువలు, చెరువుల గట్లను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తున్నారు. దీనివల్ల కాలువలు తెగిపోయే ప్రమాదం తప్పుతుందన్నారు.మురుగునీరు నిలిచి పోకుండా, వర్షపు నీరు సులభంగా బయటకు పోయేలా కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, గుర్రపు డెక్కను తొలగిస్తున్నారన్నారు. మురుగు కాలువల నిర్వహణ సరిగ్గా ఉంటే దోమల నివారణ జరిగి, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అరికట్ట వచ్చునన్నారు.వంద రోజుల కార్యాచర ణను కేవలం ప్రభుత్వ కార్యక్ర మంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలచాల న్నారు. ఉపాధి హామీ నిధుల అనుసంధానం తోఈ పనులన్నింటినీ అనుసంధానించారన్నారు దీనివల్ల ఒకవైపు గ్రామీణ పేదలకు వేసవిలో ఉపాధి లభిస్తుంది, మరోవైపు గ్రామాల్లో శాశ్వత జల వనరుల ఆస్తులు సృష్టించ బడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడి డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర - ప్లాస్టిక్ రహిత రాష్ట్రమే లక్ష్యం

గోకవరం (మనసులో మాట), మే 16 : స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రామలక్ష్మి కోరారు. మండల కేంద్రం గోకవరంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఆసుపత్రి వైద్యులు, అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు ప్లాస్టిక్ నియంత్రణ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం గా

వినియోగించాల్సిన వస్తువుల్ని వాడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారి డాక్టర్ రామలక్ష్మి, అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రాయవరపు శ్రీనివాసు మాట్లాడుతూ పరి శుభ్రత మీద ప్రతి ఒక్కరికీ గాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమన్నారు. ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ప్లాస్టిక్

పూర్తి గా నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు అల్లాడి అరుణ ,పిట్ట అరుణ్, సిబ్బంది పాల్గొన్నారు

దోమల నిర్మూలనలో భాగస్వాములు కండి

పి గన్నవరం మే 16 (మనసులో మాట).. దోమల నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని నగరం లూ టు కుర్రు, పిహెచ్సి వైద్యాధికారులు జాన్ లెవి కె సత్యవతి, మౌనిక సూచించారు జాతీయ డెంగ్యూ దినోత్సవం లో భాగంగా శనివారం రెండు పీహెచ్సీల పరిధిలో మానవహారం అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు సమాజ భాగస్వామ్యంతోనే డెంగ్యూ నియంత్రణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత చెక్, క్లీన్ కవర్ అని నినాదాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బి నరసింహారావు పి భాగ్యవతి సిహెచ్ రాజేంద్ర బాబు హెల్త్ అసిస్టెంట్లు ఎం ఎల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రతి గృహం సౌర విద్యుత్తు ఉత్పత్తి చేయాలి..

- విద్యుత్ శాఖ అధికారి గౌతురాజు...

కాకినాడ (మనసులో మాట) మే 16.. భవిష్యత్తు తరాలకు ఇంధన వనరుల కొరత రాకుండా ఉండేందుకు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సబ్సిడీతో సోలార్ ప్యానల్ ను సమకూరుస్తున్నందున ప్రతి ఒక్కరు సద్వినియోపరుచు కోవాలని విద్యుత్ శాఖ డి 4 ఏఈ గౌతురాజు తెలిపారు . స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సోలార్ ప్యానల్ ఏర్పాటుపై శనివారం జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 2010లో తొలిసారి కేంద్ర ప్రభుత్వం సోలార్ మిషన్ ను ప్రారంభించిందన్నారు. ప్రతి ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్తును గృహ అవసరాలకు సరిపోను మిగిలిన కరెంటును గ్రిడ్ తో అను సంధానిస్తారని అన్నారు. ఈ పరికరాల ఏర్పాటుకు బ్యాంకు నుంచి రుణ సౌకర్యాన్ని కల్పించడం జరుగు తుందన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి వలన అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తుండగా వెనుకబడిన వర్గాలకు రూ. 80 వేలు, ఇతరులకు రూ. 60 వేలు సబ్సిడీ లభించనుందని అన్నారు. సోలార్ విద్యుత్తుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తుండటంతో వీటి వినియోగం కూడా క్రమేనా పెరుగు తుందన్నారు. ఇళ్లపై సోలార్ ప్యానల్ ను అమర్చడం, నిర్వహణకు సంబంధించి నిరుద్యోగ యువతకు శిక్షణ కూడా ఇస్తున్నట్లు గౌతురాజు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, దాసరి శ్రీధర్, బీహెచ్ రామకృష్ణంరాజు సూర్యనారాయణ ,ప్రసాద్ నాయుడు, కె. శ్రీరామరాజు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పల్టీలు కొట్టిన కారు - తప్పిన పెను ప్రమాదం

- రాముడు దర్శనం స్వాములు సురక్షితం

గోకవరం (మనసులో మాట), మే 16 : ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు తీర్థయాత్రలు చేయడంలో భాగంగా కారులో ఐదుగురు స్వాములు శనివారం భద్రాచలంలో సీతారాముల వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో గోకవరం మండలం వచ్చేసరికి కారు అదుపుతప్పి పల్టీలు కొట్టుకుంటు వెళ్లి బోల్తా పడింది. స్థానికులు వెంటనే కారులో చిక్కుకుపోయిన స్వాములను బయటకు తీశారు. స్వల్ప గాయాలు తప్ప ఎవరికి ఎటువంటి ప్రాణహాని లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన కిర్లంపూడికి చెందిన ఏ అర్జున్ , కె చిన్న, , సాంబమూర్తి, బి శ్రీను, డి నారాయణ ఆంజనేయ స్వామి మాల వేసుకున్నారు. తీర్థయాత్రలో భాగంగా భద్రాచలంలోని శ్రీ రాములు వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం లో గోకవరం మండలం కృష్ణునిపాలెం పంచాయితీ పరిధిలోని రామన్నపాలెం గ్రామ శివారుకు వచ్చేసరికి స్వాములు ప్రయాణిస్తున్న కారు ఒకసారిగా అదుపుతప్పడంతో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు రెండు సార్లు పల్టీలు కొట్టడంతో కారులో ఐదుగురు స్వాములు కారులో ఇరుక్కుపోయారు. హుటా హుటిన ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు కారులో చిక్కుకుపోయిన స్వాములను బయటకు తీసి వెంటనే 108 కు సమాచారం అందించి గోకవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. స్వాములకు స్వల్ప గాయాలకు తగిలేయన్నారు. ఎటువంటి ప్రాణాయాప పరిస్థితి లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న గోకవరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద గల కారణాలను విచారిస్తున్నారు.

ఆ స్వామిని దర్శించుకోలేదు స్వాములు భావిద్వేగం

ప్రాణ నష్టం లేకుండా ఆంజనేయ స్వామి మాల వేసుకుని తీర్థయాత్రలో భాగంగా భద్రాచలంలో సీతారాముల వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలో రంపచోడవరం లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోకుండా రావడంతోనే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చునని స్వాములు భాగ్యేదానికి గురయ్యారు. కారు ప్రమాదం చూసిన స్థానికులు ప్రాణ నష్టం లేకుండా అందరూ స్వల్ప గాయాలతో బయటపడడం ఆ స్వామివారి మహిమగానే ఇటు స్థానికులు అటు స్వాములు చర్చించుకున్నారు

శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమంతో ఆర్థిక స్థిరత్వం

- దేశంలోనే తొలి సారిగా వాహనంతో కూడుకున్న మహాలక్ష్మి హోమం

రాజమహేంద్రవరం (మనసులో మాట) మే 16: పంచ పర్వములలో మహా పర్వమైనటువంటి అమావాస్య రోజున శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం ప్రాంగణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం దర్శ (అమావాస్య) ప్రయుక్త శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమం జరిగింది. భారత దేశంలోని మొట్ట మొదటి సారిగా వాహనంతో కూడుకున్న మహాలక్ష్మి హోమం జరగడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో పండిత పురోహితుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. దర్శ (అమావాస్య) రోజున చేసే శ్రీ లక్ష్మీ కుబేర సుదర్శన హోమం చాలా పవిత్రమైనదని, ఈ హోమం వలన సంపద, ఆర్థిక స్థిరత్వం, రక్షణ కోసం చేసే ఒక శక్తివంతమైన పూజా విధానమని, దీని ద్వారా లక్ష్మీదేవి, కుబేరుడు, సుదర్శన చక్రం (విష్ణుమూర్తి) యొక్క అనుగ్రహం కలుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, నగర ప్రముఖులు కూర్మదాసు ప్రభాకర్, గారపాటి సూర్యనారాయణ, పెద్దిరెడ్ల శ్రీనివాస్, నరసింహారాజు, ఉమా మార్కండేయ లలితా మండలి సభ్యులు పాల్గొన్నారు. పూజ కార్యక్రమాల నిమిత్తం ఆసక్తి కలవారు బోడెం నాగ సత్య రవికుమార్ శర్మ 9908798988 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

గోర్సలో ప్రభుత్వ భూమి కబ్జాపై సిపిఐ ధ్వజం

- పేదలకు మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సాకా రామకృష్ణ డిమాండ్

పిఠాపురం (మనసులో మాట)మే 16: మండల పరిధిలోని గోర్స గ్రామంలో వెలమపేటను ఆనుకుని ఊర చెరువు గట్టుపై ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురికావడంపై సిపిఐ నాయకుడు సాకా రామకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిపిఐ బృందంతో కలిసి ఆయన కబ్జాకు గురవుతున్న 246 సర్వే నెంబర్‌లోని 60 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న ఈ స్థలంపై కబ్జాదారుల కన్నుపడి అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలోనే ఈ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ప్రయత్నించినప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల అది కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. ప్రస్తుతం కొమరగిరికి చెందిన ఒక వ్యక్తి ఇక్కడ ఐదు సెంట్ల స్థలంలో అక్రమంగా తాటాకిల్లు నిర్మాణం చేపట్టారని, దానిని అధికారులు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల స్థలాల విషయంలో ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గోర్సలోని ఈ స్థలాన్ని స్థానిక పేద ప్రజలకు మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలుగా ప్రకటించాలని కోరారు. దీనితో పాటు కొత్తపల్లి మండలం కొమరగిరి పరిధిలోని 72 ఎకరాల భూమిలో పట్టాల పంపిణీ ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన పేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల, గ్రామ స్థాయి నాయకులు స్థానిక నిరుపేదలు సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాలో పోలీసుల శ్రమ దానం

- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సందర్భంగా..

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 16: జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ మార్గదర్శకత్వంలో శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లు, పోలీసు కార్యాలయాలు, క్వార్టర్స్, పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ప్రత్యేక శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలనుసారం ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి మూడవ శనివారం 'స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని తమ కార్యాలయాలు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. చెత్తా చెదారం తొలగించి, పరిశుభ్రమైన వాతావరణం కోసం చర్యలు చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి హరిత హారానికి తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు పరిశుభ్రత కీలకమన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, సమాజంలో స్వచ్ఛత పట్ల బాధ్యతాభావం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

రైతే రాజు నినాదంతో గండేపల్లిలో జీలుగు విత్తనాల పంపిణీ

గండేపల్లి (మనసులో మాట) మే 16: గండేపల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతును అన్ని విధాలా ఆదుకునే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు.కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న కీలక కార్యక్రమాలు వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతును కేంద్రబిందువుగా చేసుకుని పనిచేస్తున్నది ఈ కూటమి ప్రభుత్వమే. వ్యవసాయం దండగ కాదు, పండగ అయ్యేలా చేస్తాం" అని బొల్లంరెడ్డి రామకృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి రామయ్య,వెంపాటి రాజు, ఆళ్ల సత్తిబాబు, రెడ్డి సుబ్బారావు కంటిపూడి జమ్మి, చిటికెల కన్నబాబు,యరకారెడ్డి వెంకట్ రెడ్డి, గువ్వల సతీష్, రైతు రెడ్డి దుర్గారావు, రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు.

కాకినాడ (మనసులో మాట) మే 16.. అండమాన్‌కు రుతుపవనాలు వచ్చేసేసాయి. మనకి ఎప్పుడో తెలుసా...? భారత వాతావరణ శాఖ (ఐ ఎం డి) శనివారం ఒక చల్లని కబురు అందించింది. అండమాన్ సముద్రం లోకి నైరుతి రుతుపవనాలు అధికారికం గా ప్రవేశించాయని తెలిపింది. దీంతో దేశంలో వర్షాకాలం మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నెల చివరి వారంలో రుతు పవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ఐ. ఎం. డి అంచనా వేస్తోంది. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

రుతు పవనాల ప్రస్తుత స్థితి ఇలా ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం ప్రాంతాల్లో అలాగే అండమాన్, నికోబార్ దీవులలో రుతు పవనాలు విస్తరించాయి. ఆగ్నేయ అరేబియా సముద్రం లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ఋతు పవనాలు ప్రవేశించాయని తెలిపింది . ఇకపోతే మరో మూడు నుండి నాలుగు రోజుల్లో ఈ రుతు పవనాలు మరింత విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఐ.ఎం.డీ ప్రకటించింది.ఈ నెలలోపు భారతదేశంలోకి రుతు పవనాలు ప్రవేశించే అవకాశం ఉందని ఐ.ఎం.డీ శనివారం తెలిపింది. ప్రాథమికంగా మే 26 వ తేదిని రుతు పవనాల ప్రవేశానికి సూచించి నప్పటికీ, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుంటే ఆ తేదీకి నాలుగు రోజులు ముందుగా లేదా వెనుకగా రుతు పవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. అంటే, మే చివరి వారంలో ఎప్పుడైనా కేరళలోకి రుతు పవనాలు ప్రవేశించే అవకాశం ఉందని స్పష్టమైంది. సాధారణ రుతు పవనాల చలనం పరిశీలిస్తే సాధారణం గా భారత వాతావరణ అంచనా ప్రకారం ప్రతి సంవత్సరం జూన్ 1 నాటికి కేరళలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. అక్కడి నుండి రుతు పవనాలు ఉత్తర దిశగా కదులుతూ, క్రమంగా దేశంలోని మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాయి. కేరళలో రుతు పవనాలు ప్రవేశించిన తేదీ నుండి, అవి విస్తరించిన ప్రాంతాల్లో వర్షాలు ప్రారంభమవుతాయి. ఈ వర్షాకాలం సాధారణంగా సెప్టెంబర్ వరకు కొనసాగుతుంది.తెలుగు రాష్ట్రాల్లో ఎప్పుడు?

రుతు పవనాలు కేరళలో ప్రవేశించిన తర్వాత, అవి ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతానికి విస్తరిస్తాయి. ఆ తర్వాత రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు, తెలంగాణ రాష్ట్రానికి విస్తరించి వర్షాలు కురిపిస్తాయి.ల గత ఏడాదితో పోలిక చుస్తే గత ఏడాది (2025 లో) రుతుపవనాలు సాధారణ తేదీ కంటే ఎనిమిది రోజుల ముందుగానే కేరళలో ప్రవేశించాయి.అరేబియా మహాసముద్రంలో ఏర్పడిన అల్పపీడన వ్యవస్థ, అనుకూల వాతావరణ పరిస్థితులు దీనికి కారణమయ్యాయి. 2009 తర్వాత గత ఏడాదే రుతుపవనాలు అత్యంత ముందుగా ప్రవేశించాయి. ఆ సమయంలో కేరళలో భారీ నుండి అతిభారీ వర్షాలు, బలమైన ఈదురుగాలులు కారణంగా కొన్ని రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ కూడా ప్రకటించారు

క్రైస్తవ శాంతి ర్యాలీకి దళిత సంఘాలు సంఘీభావం

పి గన్నవరం మే 16 (మనసులో మాట) ఈనెల 18వ తేదీన రాజోలు నియోజకవర్గం లో క్రైస్తవ సంఘాలు నిర్వహిస్తున్న శాంతి ర్యాలీకి మామిడి కుదురు మండల పరిధిలోని మాల మహానాడు మండల అంబేద్కర్ యువజన సంఘం మండల ఎస్సీ సంక్షేమ సంఘం మద్దతు తెలిపాయి మామిడికుదురు అంబేద్కర్ సామాజిక భవనంలో శనివారం సంఘీ సమావేశం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కలిగితి పల్లంరాజు అధ్యక్షతన జరిగింది క్రైస్తవ శాంతి ర్యాలీకి సంఘీభావంగా సమావేశంలో తీర్మానం చేశారు దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడానికి 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ప్రత్యేక ఉత్వర్వలను రద్దు చేయాలని దీనిపై కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొంతు మణి రాజు పేర్కొన్నారు దళిత క్రైస్తవులు ఎస్సీలు కంటే ఎక్కువగా వివక్షతను ఎదుర్కొంటున్నారని విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు ఈ సమావేశంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు నీతి పూడి మహేష్ జేఏసీ అధ్యక్షులు మట్టా సత్తిబాబు ఎంపీటీసీల సమక్ష అధ్యక్షులు నెల్లి దుర్గాప్రసాద్ చింతా భాస్కరరావు మర్లపూడి దొరబాబు పాలమూరి గోపాల్ తాడి రాంబాబు సూరిబాబు కోట రామచంద్రరావు చి ల్లె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో వర్షాకాలం కి ముందుగా

నవధాన్యాల సాగు పై అవగాహన కార్యక్రమం

రంపచోడవరం(మనసులో మాట) మే 16.. అడ్డతీగల మండలంలో రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో డిపిఎం శ్రీ రాబిన్ ఆధ్వర్యంలో వర్షాకాలానికి ముందుగా నవధాన్యాల సాగు పై విత్తనాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానశీ మాట్లాడుతూ వర్షా కాలానికి ముందుగా ఈ నవధాన్యాల సాగు చేపట్టడం ద్వారా భూమి సారవంతమవుతుందని మరియు అదనపు ఆదాయం కూడా పొందవచ్చని తెలియజేశారు. డిపిఎం మాట్లాడుతూ ఎకరానికి 15 కిలోల చొప్పున 30 రకాల విత్తనాలు కిట్ రూపంలో అందజేస్తారని ఒక్కొక్క కిట్టు ధర రూపాయలు 1200 నుంచి 1500 ఉంటుందని తెలియజేశారు. ఈ కిట్లు

కావలసిన రైతు సోదరులు గ్రామాలలోని రైతు సాధికారిక సంస్థ ప్రతినిధులను కలవ వలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శివ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సాగు చేపట్టడం ద్వారా భూమిలోని నత్రజని శాతం పెరుగుతుందని మరియు సూక్ష్మజీవుల అభివృద్ధి చెందుతాయని తద్వారా రాబోయే ఖరీఫ్ పంటకాలంలో ఎరువుల వినియోగం తగ్గించవచ్చని మరియు మంచి దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.

పెద్దాపురంలో సీపీఐ నేతలు

వినూత్న నిరసన

పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 16; పెట్రో ధరలను ఏకపక్షంగా పెంచటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిపిఐ రాష్ట్ర నేత తాటిపాక మధు ఆధ్వర్యంలో పెద్దాపురం మరిడమ్మ తల్లి ఆలయం వద్ద సిపిఐ నేతలు కార్యకర్తలు మోకాళ్ళపై కూర్చుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సేవల్లో తరిస్తూ సామాన్య మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నట్లు ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపు కారణంగా ప్రజలపై అధిక భారం పడిందన్నారు. తక్షణమే పెంచిన పెట్రో ఉత్పత్తుల ధరలను తగ్గించాలని మధు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ పెద్దాపురంలో ర్యాలీ చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బోడికొండ, పెద్దాపురం కార్యదర్శి సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ, త్రిమూర్తులు, వెంకట్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

లారీ ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు...

అండగా నిలిచిన అధికార యంత్రాంగం..

కాకినాడ (మనసులో మాట) మే 16.. కాకినాడ రూరల్ చీడీగ వద్ద హైవే పై శనివారం ఉదయం జరిగిన లారీ ప్రమాదానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రమాదం లో మరణించిన, గాయపడిన క్షతగాత్రులకు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్, ప్రైవేట్ హాస్పటల్ లో ప్రత్యేక వైద్య సదుపాయం ఏర్పాట్లును చేసినట్లు కాకినాడ ఆర్.డి.ఓ. ఎస్. మల్లిబాబు తెలిపారు.

ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే డ్వామా పీడీ మధుసూదన్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ జితేంద్ర రూరల్ తహసీల్దార్ ఎస్. ఎల్.ఎన్.కుమారి తో కలిసి కాకినాడ ఆర్.డి.ఓ.ఎస్.మల్లి బాబు మరణించిన వ్యక్తులకు తక్షణ పోస్టుమార్టం నిర్వహణ కార్యక్రమంచేసేందుకు చర్యలు తీసుకున్నారు. అనంతరం వారి బంధువులకు మృతదేహాలు అప్పగించడంతో పాటు అంత్యక్రియల నిమిత్తం కాకినాడ ఆర్.డి.ఓ. మల్లి బాబు చేతుల మీదుగా మృతుల కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.25 వేల రూపాయలు నగదు అందజేశారు.త్వరలోనే ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం అందించి, మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదు కుంటామని ఈ సందర్భంగా ఆర్.డి.ఓ ఎస్. మల్లిబాబు తెలిపారు.

అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

రంపచోడవరం (మనసులో మాట)మే 16.. అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు శనివారం నాడు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ. ఆంధ్రప్రదేశ్ అనేది రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో మరియు ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం అని మెడికల్ సూపరిటెండెంట్ మహేష్ రెడ్డి అన్నారు. అలాగే ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి స్వచ్ఛత కార్యక్రమాలకు రాష్ట్రంలో ప్రత్యేకంగా శ్రీకారం చుట్టారు అని ప్రతి గవర్నమెంట్ పరిధిలో ఉన్న ఇటువంటి మంచి కార్యక్రమం మనం అందరం కలసి కట్టుగా చెయ్యాలి అని అన్నారు. అలాగే హాస్పిటల్ లొ పరిశుభ్రత పట్ల అందరు మంచి అవగాహనా కలిగి ఉండాలని మహేష్ రెడ్డి అన్నారు. అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ మరియు పి. హెచ్. సి కలసి జాతీయ డెంగ్యూ దినోత్సవ నివారణ కార్యక్రమంను స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లొ అవగాహనా ర్యాలీ చేసి,ఆశ వర్కర్లు, మెడికల్ స్టాఫ్ కలసి స్లోకన్స్ చెప్పారు. తరువాత ఆర్. టి. సి బస్టాండ్ లొ ఉన్న ప్రజలకు, వేచి ఉన్న ప్రయాణికులుకు, ఆటో డ్రైవర్స్ కు డెంగ్యూ పై అవగాహనా కల్పించారు. డెంగ్యూ వ్యాధికి సంబంధించిన రక్త పరీక్షల మన హాస్పిటల్ లొ చేస్తాం అని,వర్షాకాలం ప్రారంభానికి ముందే దోమల నివారణ చర్యలను ముమ్మరం చేయడం మరియు ప్రజలను అప్రమత్తం చేయడం ఈ రోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని, మురికి కుంట లొ నీళ్లు నిల్వ లేకుండా చూడాలని మహేష్ రెడ్డి కోరారు.

అలాగే హాస్పిటల్ లొ ప్రతి నెల జరుగు కార్యక్రమల గురించి, ముఖ్యంగా ఈ రోజు జరుగు కార్యక్రమం ను,ప్లాస్టిక్ నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి, ప్రతి ఇంట్లో, సమాజంలో, ప్లాస్టిక్ నివారణ తగ్గించాలని ప్రతి బాధ్యత కలిగిన,వ్యక్తి,ప్రభుత్వ ఇచ్చిన ఆదేశాలను పాటించాలని కౌన్సిలర్ నారే వాసు అన్నారు.అలాగే పి హెచ్ సి వైద్యులు దేవి ప్రియాంక మాట్లాడుతు ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం దేశవ్యాప్తంగ జాతీయ డెంగ్యూ దినోత్సవం గా జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని "ఐక్యత. చర్య. నిర్మూలన." ఎలిమినేట్ అనే ప్రత్యేక థీమ్‌తో నిర్వహిస్తున్నారు అని,డెంగ్యూపై పోరాటంలో సమాజ భాగస్వామ్యం ఎంతో కీలకమని ఈ థీమ్ స్పష్టం చేస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమం లొ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్టాఫ్, ఊహ, దేవుడు, రమణ రెడ్డి, వినయ్, పిహెచ్సి స్టాఫ్ లక్ష్మణరావు, శ్రీను,సత్యవతి, ఏఎన్ఎమ్ లు , యమ్ ఎల్ హెచ్ పీస్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం - స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర - ఎమ్మెల్యే వేగుళ్ళ

మండపేట (మనసులో మాట) మే 16.. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఎక్కువగా వినియోగిస్తే ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదముందని హెచ్చరించారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మండపేట పట్టణంలోని 20వ వార్డులో పర్యటించారు. ఈ సంధర్భంగా పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సాధించాలంటే ముందు స్వచ్ఛాంధ్ర సాధించాలన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. పర్యావరణాన్ని మనం కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటామని అందుకు చెట్లు విరివిగా నాటండని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మెప్మా ఆర్.పి.లు, మున్సిపల్ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, మేడింటి సూర్యప్రకాష్, మేడింటి కమలకుమారి, పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, బిజెపి సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, గోదవర్తి రామచంద్రరావు, అమలాపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి దేవు శ్రీను, కాశిన కాశీ విశ్వనాధం, టేకి వెంటరమణ, షేక్ కరీం, పెనుబోతుల సత్తిబాబు, గండి నాగేశ్వరరావు, నాయుడు రాంబాబు, దొంతంశెట్టి మల్లేశ్వరరావు, గుండపరెడ్డి శ్రీనివాస్, కర్రి సతీష్, మార్గాని గంగాభవాని, చల్లా నాగమణి, మందపల్లి సూరిబాబు, గనిశెట్టి బాబి, నరిగిరి బాపయ్య, సవరపు సతీష్, బడుగు రత్నంరాజు, సాధనాల చక్రపాణి, మునిసిపల్ ప్రత్యేక అధికారి ఆర్.డి.ఎం.ఎ నాగ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావు, డిప్యూటీ ఈ.ఈ కె. శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం. సత్తిరాజు, మెప్మా సి.ఎం.ఎం పి. సుజాత, సి.ఓలు, ఆర్.పి.లు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలకు తీవ్ర ఇబ్బందులు

- వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత

పిఠాపురం, (మనసులో మాట) మే 16: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలు అనేక రకాలుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వైసిపి కాకినాడ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత విమర్శించారు. కూటమి ప్రభుత్వ పరిపాలనపై ఆమె శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కింది విషయాలను తెలియజేశారు. ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమైందని, ప్రజలకు కనీస ముందస్తు ఊరట కల్పించకుండా పొదుపు మంత్రం పాటించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మండిపడ్డారు. ప్రభుత్వం ఒకవైపు ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ, మరోవైపు భారీగా దుబారా ఖర్చులకు పాల్పడుతోందని సుజాత ఆరోపించారు. అమరావతి నిర్మాణాలకు రూ. 2900 కోట్లు, కరకట్ట నివాసాల రీమోడలింగ్ కోసం రూ. 16 కోట్లు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలకు రూ. 9 కోట్లు చొప్పున అడ్డగోలుగా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని విమర్శించారు.

అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడుస్తున్నా ఆడబిడ్డ నిధికి డబ్బులు లేవని, కొత్త పింఛన్ల ఊసే లేదని ధ్వజమెత్తారు. ప్రతి నెల రూ. 7 వేల కోట్ల అప్పులు చేస్తూ కేవలం పబ్లిసిటీకే ప్రాధాన్యత ఇస్తున్నారని దుయ్యబట్టారు.

రాష్ట్రంలో మహిళలపై దారుణమైన సంఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని సుజాత ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గం పక్కనే మహిళలపై దారుణంగా హత్యలు జరుగుతుంటే శాంతిభద్రతల పరిరక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ నిధులను నిలిపివేసి పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళా లోకం తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.